01ATP22F_01ATP22F.qxd 22-12-2024 PM 10:31 Page 1

అనంతపురం/శ్రీ సత్యసాయి
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
సోమవారం 23 డిసెంబర్ 2024 పేజీలు : 04

# అభివృద్ధి పనులను పరిశీలించిన మంత్రి సవిత



అభివృద్ధి పనులను పరిశీలిస్తున్న మంత్రి సవిత

పెనుకొండ డిసెంబర్ 22 ప్రభాతవార్త

నియోజకవర్గ పరిధిలో జరుగుతున్న పలు అభివృద్ధి పనులను ఆదివారంరాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ చేనేత జోలి శాఖ మంత్రి సంజీవరెడ్డి గారి సవిత పరిశీలించారు. పెనుకొండ మండలం పరిధిలో పట్టణంలో నుండి కుంభకర్ణ ప్రాజెక్టు వరకు నిర్మిస్తున్న బీటీ రోడ్డును కొత్తచెరువు మండలంలో మరుకుంటపల్లి గ్రామం నుండి గుట్టూరు గ్రామము వరకు వేస్తున్న బీటీ రోడ్డును ఆమె పరిశీలించారు. సంబంధిత సంబంధిత రోడ్ల నిర్మాణానికి 18 కోట్ల రూపాయలు మంజూరైనట్లు ఆమె తెలిపారు ఆర్ అండ్ బి అధికారులతో పనుల వివరాలు గురించి అడిగి తెలుసుకున్నారు పనులలో నాణ్యత లోపించకుండా చూడాలన్నారు నాణ్యత లోపం కనిపిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

# ప్రజాస్వామ్య భారత దేశంలో బాబా సాహెబ్ అంబేద్కర్ కచ్చితంగా భగవంతుడే....!

## - సిడబ్ల్యూసి మెంబర్.రఘువీరారెడ్డి.


విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న సిడబ్ల్యుసి మెంబర్ రఘువీరారెడ్డి ,

మడకశిర టౌన్ డిసెంబర్ 22 ప్రభాతవార్త

రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకొని పార్లమెంటులో జరిగిన చర్చ సందర్భంగా అధికార పక్షం మరీ ముఖ్యంగా బీజేపి పార్టీ దేశ ప్రజలకు ఎటువంటి సందేశాన్ని యివ్వ దలచిందో అర్థం కాలేదని అన్నారు.మన రాజ్యాంగం సమస్త దేశ ప్రజలను, ప్రాంతాలకు, భాషలకు, మతాలకు , కులాలకు అతీతంగా అందరినీ కలిపి వుంచి భిన్నత్వం ఏకత్వాన్ని కాపాడుతున్న పవిత్ర గ్రంధం,బాబా సాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబెద్కర్ అందించిన మన రాజ్యాంగం. ఆ నాడు కాంగ్రెస్ పార్టీ,పార్టీ పెద్దలు అంబేద్కర్ గారి విశిష్ట జ్ఞానాన్ని గుర్తించి వారిని రాజ్యాంగ రచనా కమిటీ కీ చైర్మన్ భాద్యతలు అప్పగించి తగురీతిన గౌరవించిందన్నారు.ఆసందర్భంగా అనేక మంది వారివారి అభిప్రాయాలను వ్యక్త పరిచారు. అంతిమంగా బాబా సాహెబ్ ఆలోచలకు అనుగుణంగా రాజ్యాంగం నిర్మాణం జరిగి,జవహర్‌లాల్ నెహ్రు, సర్దార్ పటేల్, మోలానా అబ్దుల్ కలాం అజాద్ వంటి నాయకుల సహకారంతో ఆమోదం పొందింది అన్నారు.రాజ్యాంగం యొక్క 75 సంవత్సరాల ఘన చరిత్రలో దేశ నిర్మాణంలో భాగమైన పెద్దలను వారి త్యాగాలను, దూరదృష్టిని చిన్నది చేసి చూపే అల్పబుద్ధి, హోం మంత్రి అమిత్‌షాది అని మండిపడ్డారు.

# దేశంలో మొట్టమొదటి సారిగా డ్రిప్ తీసుకొచ్చింది చంద్రబాబే


రైతులకు ఎమ్మెల్యే పరిటాల సునీత, డ్రిప్ స్వింగ్ కలర్ పంపిణీ చేస్తున్న దృశ్యం

- గత ఐదేళ్లలో డ్రిప్ సబ్సిడీ లేక రైతులు తీవ్రంగా నష్టపోయారు
- చంద్రన్న మళ్లీ వచ్చాడు.. రైతుల పొలాలకు డ్రిప్ వచ్చింది..
- రైతులకు డ్రిప్, స్ప్రింకర్ల పంపిణీలో ఎమ్మెల్యే పరిటాల సునీత..



కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే పరిటాల సునీత , పరిటాల శ్రీరామ్

చెన్నేకొత్తపల్లి,డిసెంబర్22 ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్,, రాష్ట్రానికి డ్రిప్, స్ప్రింక్లర్లను మొట్టమొదట, సారిగా,తీసుకొచ్చింది.. ముఖ్యమంత్రి చంద్రబాబేనని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నా రు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాప్తాడు నియోజకవర్గానికి మళ్లీ పెద్ద ఎత్తున డ్రిప్పు, స్ప్రింక్లర్లను మంజూరు చేశారు. ఆదివారం, చెన్నేకొత్తపల్లి మండల కేంద్రంలోని, డాక్టర్ అంబేద్కర్ సర్కిల్ యందు,వీటిని రైతులకు పంపిణీ చేసే కార్యక్రమం, నిర్వహించారు, ఈ కార్యక్రమం, రైతులకు, పండుగ వాతావరణంలో సాగింది. చెన్నేకొత్తపల్లి వద్ద జరిగిన ఈకార్యక్రమంలో ఎమ్మెల్యే పరిటాల సునీత, ధర్మవరం టీడీపీ ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఏపీఎంఐపీ అధికారులు, కంపెనీ ప్రతినిధులు, స్థానిక టీడీపీ నాయకులు, రైతులు పెద్ద ఎత్తున హాజరయ్యారు. చెన్నేకొత్తపల్లి, కనగానపల్లి, రామగిరి మండలాలకు చెందిన రైతులకు ఇక్కడ డ్రిప్పు, స్ప్రింక్లర్లు పంపిణీ చేశారు. దీనిపై రైతులు హర్షం వ్యక్తం చేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే పరిటాల సునీత మాట్లాడుతూ ఐదేళ్ల తర్వాత మళ్లీ రైతు ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని.. అందుకే రైతుల కళ్లలో ఆనందం కనిపిస్తోందన్నారు. వర్షాభావ పరిస్థితులను ఎదుర్కొని.. ఉన్న సాగునీటి వనరులతో పంటలు సాగు చేస్తున్న రైతులకు డ్రిప్పు, స్ప్రింక్లర్లు ఎంతగానో ఉపయోగపడుతున్నాయన్నారు. ఆ రోజుల్లోనే ముఖ్యమంత్రిగా ఉన్న చంద్రబాబు అనంతపురం జిల్లా రైతుల కష్టాలు ప్రత్యక్షంగా చూశారన్నారు. సింగపూర్ కి వెళ్లినప్పుడు అక్కడ టెక్నాలజీ చూసి తొలిసారి తెలుగు రాష్ట్రాలకు డ్రిప్పు, స్ప్రింక్లర్లు తీసుకొచ్చారన్నారు. అయితే గత వైసీపీ ప్రభుత్వంలో డ్రిప్పు స్ప్రింక్లర్లు రైతులకు సరిగా ఇవ్వక.. వందల కోట్ల రూపాయల పంటలు, రైతులు నష్టపోయారన్నారు. మళ్లీ తెలుగు దేశం పార్టీ ప్రభుత్వం వచ్చిన తర్వాతనే రైతులకు డ్రిప్పు, స్ప్రింక్లర్లు ఇస్తున్నామన్నారు. 5ఎకరాల వరకు ఉన్న రైతులకు 90శాతం సబ్సిడీ ఇస్తున్నట్టు చెప్పారు. ఇప్పటికే చెన్నేకొత్తపల్లి మండలంలో 420 మందికి, కనగానపల్లి మండలంలో 318 మందికి, రామగిరి మండలంలో 127 మంది రైతులకు డ్రిప్పు, స్ప్రింక్లర్లు అందిస్తున్నామన్నారు. ఇవాళ ఒక్కరోజే 60 మంది రైతుల సంబందించి 73.8 హెక్టర్లకు డ్రిప్పు, స్ప్రింక్లర్లు అందిస్తున్నట్టు వివరించారు. మొత్తం దీని విలువ 58లక్షల 63వేలు కాగా.. ప్రభుత్వవారు మంజూరు చేస్తున్న రాయితీ 48లక్షల 48వేలు ఉంటుందని.. రైతులు చెల్లించాల్సిన మొత్తం 13లక్షల 88వేలు మాత్రమేనన్నారు. త్వరలో 10ఎకరాల రైతులకు కూడా 90శాతం సబ్సడీతో డ్రిప్ సౌకర్యం కల్పించేలా చూడాలని ముఖ్యమంత్రి గారిని, వ్యవసాయశాఖా మంత్రి గారిని కోరినట్టు చెప్పారు. ఈ డ్రిప్పు, స్ప్రింక్లర్లు పార్టీలకతీతంగా అందిస్తున్నామని.. రైతుల్లో పార్టీలు చూడమన్నారు. కానీ ఎవరైనా అనర్హులు తీసుకుంటే కచ్చితంగా చర్యలు ఉంటాయన్నారు. కరువు ప్రాంతాన్ని ఆర్టికల్చర్ హబ్ గా, మార్చడమే, చంద్రబాబు ధ్యేయం..చంద్రబాబు వచ్చాకే, రైతులకు పండగ వచ్చింది....ధర్మవరం టీడీపీ ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్ అనంతపురం, జిల్లాలోని కరువు ప్రాంతాలని హార్టికల్చర్, హబ్బుగా, మార్చడమే చంద్రబాబు దేయమని ధర్మవరం, నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ పరిటాల శ్రీరామ్ అన్నారు, ఈ సందర్భంగా మాట్లాడుతూ, గత, ఐదేళ్ల తర్వాత డ్రిప్పు, స్ప్రింక్లర్ల పంపిణీతో రైతుల కళ్లలో ఆనందం చూస్తున్నామని.. ఇప్పుడు అసలైన పండుగ కనిపిస్తోందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు మొదటి నుంచి రాష్ట్రంలోని అన్ని జిల్లాలను ఒక విధంగా చూస్తే.. అనంతపురం జిల్లాను మాత్రం ప్రత్యేకంగా చూశారన్నారు. అందుకే గత టీడీపీ ప్రభుత్వంలో 10ఎకరాలు ఉన్న రైతులకు కూడా 90శాతం సబ్సిడీతో డ్రిప్పు, స్ప్రింక్లర్లు ఇచ్చిన విషయాన్ని గుర్తు చేశారు. గత వైసీపీ ప్రభుత్వంలో డ్రిప్పు, స్ప్రింక్లర్లు అందక రైతులు కర్ణాటక ప్రాంతం నుంచి తెచ్చుకున్నారని.. మరికొంత మంది సెకండ్ హ్యాండ్ వాటిని తక్కువ రేట్లకు కొని తెచ్చుకున్న పరిస్థితులు చూశామన్నారు. కానీ ఇప్పుడు చంద్రబాబు మళ్లీ ముఖ్యమంత్రి కాగానే రైతులకు డ్రిప్పు, స్ప్రింక్లర్లు పెద్ద ఎత్తున మంజూరు చేస్తున్నారన్నారు. దీనిని బట్టే రైతులకు మంచి చేసే ప్రభుత్వం ఏది.. రైతులకు మంచి చేసే నాయకుడు ఎవరో అర్థమవుతోందన్నారు. రైతులంతా ఉన్న నీటిని, ప్రభుత్వ సహకారాన్ని తీసుకుని.. వ్యవసాయం అంటే భారం కాదు.. అది సిరులు కురిపించే వృత్తి అన్నది మరోసారి నిరూపించారని శ్రీరామ్ పిలుపునిచ్చారు, ఈ కార్యక్రమంలో, టిడిపి సీనియర్ నాయకుడు, ఎల్ నారాయణ చౌదరి, హిందూపురం పార్లమెంట్, ఉపాధ్యక్షులు, దండు ఓబులేష్, టిడిపి మండల కన్వీనర్ ముత్యాల రెడ్డి, మాజీ ఎంపీపీ అమరేంద్ర, కనగానపల్లి, రామగిరి, మండల, కన్వీనర్లు, వ్యవసాయ శాఖ అధికారులు, డ్రిప్ కంపెనీ ప్రతినిధులు, టిడిపి నాయకులు కార్యకర్తలు, రైతులు, పాల్గొన్నారు.

# సామాజాభివృద్ధికి దోహదపడండి..

## - డీఎస్సీ శిక్షణార్థులతో ప్రభుత్వ విప్.


సమావేశంలో మాట్లాడుతున్న ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు.

రాయదుర్గం రూరల్, డిసెంబర్ 22 ప్రభాతవార్త:

డీ.ఎస్సీ శిక్షణ పొందిన ప్రతి ఒక్కరు సామాజాభివృద్ధికి దోహద పడాలని, ఈ పోటీ పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించి ఉపాధ్యాయులుగా రానిస్తారని ప్రభుత్వ విప్, స్థానిక ఎమ్మెల్యే కాలువ శ్రీనివాసులు ఆశాభావం వ్యక్తంచేశారు. ఆదివారం పట్టణ సమీపంలోని 74 ఉడేగోళం గ్రామసమీపాన ఉన్న టెక్స్‌టైల్ పార్కులో ఉచిత డీ.ఎస్సీ శిక్షణ తీసుకుంటున్న విధ్యార్థులతో ముఖాముఖి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడాతూ, వెనుకబడ్డ ప్రాంతాలకు చెందిన అభ్యర్థుల కోసం రాయదుర్గంలో ఏర్పాటు చేసిన ఉచిత డీ.ఎస్సీ శిక్షణ తరగతుల్లో అభ్యర్థులు నైపుణ్యత మెరుగు పరుచుకుంటారని ఆకాంక్షించారు. ఇక్కడ మెలుకువలు నేర్చుకొని పోటీ పరీక్షల్లో మెరుగైన ఫలితాలతో ఉపాధ్యాయ వృత్తి చేపట్టాలని సూచించారు. ఉద్యోగాల్లో స్థిరపడ్డ మీరు కూడా సమాజంలో అవసరమైన వారికి, ఎటువంటి సహాయానికి నోచుకోలేని వారికి సాయం అందించి సామాజాభివృద్ధికి కృషి చేయాలని వివరించారు. వివిధ విభాగాల్లో మంచి మార్కులు సాధించిన వారిని ఆయన అభినందించారు, శిక్షణ పూర్తి చేసుకున్నవారికి ఉత్తమ శ్రేణి మెటీరియల్ అందజేస్తామని తెలిపారు, అందరూ ఇంటి వద్ద శ్రద్ధగా చదువుకొని పోటీల్లో నెగ్గి ఉద్యోగం సాధిస్తారని ఆశాభావం వ్యక్తపరిచారు. ఈ కార్యక్రమంలో శిక్షణ పొందుతున్న విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# పెరిగిన నిత్యావసర ధరలు...పెరగని హాస్టల్స్ డైట్ చార్జీలు...!

- గత ప్రభుత్వం అరకొరగా పెంచి ధరలు నిర్ణయించకుండా చేతులు దులుపుకున్న వైనం
- అయినా కూడా మార్కెట్ ధరలకు, డైట్ చార్జీలకు తేడాలున్నాయంటున్న వార్డెన్లు
- కూటమి ప్రభుత్వం డైట్ చార్జీలు పెంచుతాదని ఆశతో ఎదురుచూస్తున్న వార్డెన్లు



అనంతపురం న్యూటౌన్, డిసెంబర్ 22 ప్రభాతవార్త

ప్రస్తుత మార్కెట్లో నిత్యావసర ధరలు భారీగా పెరిగాయి. కానీ ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాల్లో వసతి పొందుతున్న పేద విద్యార్థులకు డైట్ చార్జీలు పెరగకపోవడం గమనార్హం. గత ప్రభుత్వం ఎన్నికల ముందు అరకొరగా డైట్ ఛార్జీలు పెంచింది, అందుకు కూడా ధరలు నిర్ణయించకుండా...కేవలం గ్రాములు మాత్రమే నిర్ణయించడం గమనార్హం. అనంతపురం జిల్లాలో ఎస్సీ-54, ఎస్టీ-5, బీసీ-58 ప్రభుత్వ హాస్టల్స్‌లో 3 నుంచి ఇంటర్‌పైన 14,178 మంది విద్యార్థులు వసతి పొందుతూ చదువుతున్నారు. 2018లో అప్పటి టీడీపీ ప్రభుత్వం ధరలకు అనుగుణంగా హాస్టల్స్ విద్యార్థులకు డైట్ చార్జీలను పెంచి మెనూను కూడా తయారు చేసింది. ఆ డైట్ చార్జీల ప్రకారంగా 3 నుంచి 4వ తరగతి వరకు ఒక విద్యార్థికి నెలకు రూ.1000లు, 5 నుంచి పదో తరగతి వరకు ఒకరికి నెలకు రూ.1250లు, ఇంటర్ పై విద్యార్థులకు ఒకరికి నెలకు రూ.1400లను డైట్ చార్జీలుగా నిర్ణయించింది. ప్రతి ఎడాది మార్కెట్లోని నిత్యావసర సరుకుల ధరలకు అనుగుణంగా డైట్ చార్జీలను పెంచాలని, మెనూను మార్చాలని ప్రభుత్వ నిబంధన వుంది. కానీ 2019లో అధికారంలోకి వచ్చిన గత వైసీపీ ప్రభుత్వం ప్రతి ఎడాది డైట్ చార్జీలను పెంచడం, మెనూను మార్చడాన్ని పట్టించుకోకుండా పేద విద్యార్థులపై నిర్లక్ష్యం వహించింది. అలా గత ప్రభుత్వం నాలుగేళ్లకు పైగా పాత ధరలతోనే డైట్ చార్జీలను చెల్లించిందని వార్డెన్లు వాపోతున్నారు. అయితే మార్కెట్లో నిత్యావసర సరుకుల ధరలు పెరగడం, అందుకు అనుగుణంగా డైట్ చార్జీలు పెరగకపోవడంతో మెనూ అమలు చేయడానికి తమకు ఆర్థికంగా నష్టం వస్తుందని, మార్కెల్లో ధరలకు అనుగుణంగా డైట్ చార్జీలను నిర్ణయించి, మెనూ మార్పు చేయాలని జిల్లాలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ హాస్టల్స్ వార్డెన్లు వారి వారి యూనియన్ల ద్వారా జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్, ఆయా సంక్షేమ శాఖల జిల్లా ఉన్నతాధికారులను కలిసి వినతిపత్రాలు అందజేశారు. అప్పుడు ఆయా సంక్షేమ శాఖల జిల్లా ఉన్నతాధికారులు కూడా ప్రస్తుత మార్కెట్లో ధరలకు అనుగుణంగా డైట్ చార్జీలను కూడా పెంచాలని డైరెక్టర్లకు లెటర్లు రాశారు. అయినా కూడా ఈ విషయాన్ని గత ప్రభుత్వం నాలుగేళ్లకు పైగా పట్టించుకోలేదని వార్డెన్లు వాపోతున్నారు. కేవలం సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తున్న సమయంలో గత ప్రభుత్వం 3 నుంచి 4 వరకు రూ.150, 5 నుంచి 10 వరకు రూ.150, ఇంటర్‌పై విద్యార్థులకు ఒక్కొక్కరికి రూ.200లు మాత్రమే తూతూమంత్రంగా పెంచింది. కానీ పెంచిన డైట్ చార్జీలకు ధరలు నిర్ణయించకుండా, కేవలం గ్రాములు మాత్రమే నిర్ణయించడం గమనార్హం. దీనిపై స్పష్టత లేకపోవడంతో వార్డెన్లు లబోదిబోమంటున్నారు.


భోజనం తింటున్న ఓ ప్రభుత్వ హాస్టల్ విద్యార్థులు (ఫైల్)

**2018లో ప్రభుత్వం నిర్ణయించిన నిత్యావసర సరుకులు ధరలు** : కిలో పసుపు రూ.100, కారంపొడి రూ.120 ,చింతపండు రూ.100, పామాయిల్ రూ.69 , కందిపప్పు రూ.52, ఉల్లిపాయలు రూ.16, పాలు రూ.40 , వేనుశెనగ విత్తనాలు రూ.79, రాగిపిండి రూ.30, చికెన్ రూ.120, గ్యాస్ సిలెండర్ రూ.781లుగా ధరలు నిర్ణయించారు.

ప్రస్తుత మార్కెట్లో నిత్యావసర సరుకులు ధరలు :

కిలో కందిబేడలు రూ.157, చింతపండు రూ.139, ఎండుమిర్చి రూ.220, పామాయిల్ రూ.135, ధనియాలు రూ.180, ఆవాలు రూ.100, జీలకర్ర రూ.400, పసుపు రూ.250, ఉప్పు రూ.15, ఉది బేడలు రూ.140, పెసర బేడలు రూ.140, ఇడ్లీరవ్వ రూ.48, గోధుమపిండి రూ.54, ఉప్మారవ్వ రూ.58, వేరుశనగ విత్తనాలు రూ.130, పప్పులు రూ.60, చెక్కెర రూ.48, పులిహోర రూ.360లు వుంది. అరటిపండ్లు, గుడ్లు, కూరగాయలు కూడా ధరలు పెరిగాయి. కానీ గత ప్రభుత్వ నిర్లక్ష్యం వలన ప్రస్తుతం మార్కెట్లో ఉన్న నిత్యావసర సరుకులు ధరలలో కేవలం సగం ధరలను మాత్రమే ప్రభుత్వం డైట్ చార్జీల రూపంలో చెల్లిస్తుందని, అయినా కూడా మెనూ అమలు చేయడానికి తమకు చాలా ఆర్థిక నష్టం వస్తుందని, కేవలం ఉద్యోగాలను కాపాడుకోవడానికి ఆర్థిక నష్టం అయినా మెనూ అమలు చేస్తున్నామని వార్డెన్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ సమస్య ఒక్క అనంతపురం జిల్లాలోనే కాదు. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాలోనూ ఇదే పరిస్థితి ఉందని వార్డెన్లు వాపోతున్నారు. అయితే దీనిపై కూటమి ప్రభుత్వం సానుకూలంగా స్పందిస్తుందని, మార్కెట్లోని నిత్యావసర సరుకులు ధరలకు అనుగుణంగా డైట్ చార్జీలను పెంచుతాదని, మెనూను కూడా మారుస్తాదని వార్డెన్లు ఆశతో ఎదురుచూస్తున్నారు. అయితే దీనిపై కూటమి ప్రభుత్వం ఏ విధంగా స్పందిస్తుందోనన్నది వేచి చూడాల్సిందే. దీనిపై వివరణ అడిగేందుకు ఎస్సీ, ఎస్టీ, బీసీ సంక్షేమ శాఖల జిల్లా అధికారులకు వార్త విలేఖరి ఫోన్ చేయగా...స్పందించలేదు.

# అంబికా ఫౌండేషన్ ఆధ్వర్యంలో మెగా జాబ్‌మేళా

## అమర రాజా కంపెనీలో 98 మంది నిరుద్యోగులకు ఉద్యోగాలు

## నియామక ఉత్తర్వులను అందజేసిన ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ



ఉద్యోగాలకు ఎంపికైన వారితో ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ

అనంతపురం న్యూటౌన్, డిసెంబర్ 22 ప్రభాతవార్త

అనంతపురం పార్లమెంట్ సభ్యులు కార్యాలయంలో ఆదివారం అంబికా ఫౌండేషన్ ఆధ్వర్యంలో మెగా జాబ్‌వేళా నిర్వహించారు. ఈ జాబ్‌మేళాకు 145 మంది నిరుద్యోగులు హాజరుకాగా అందులో 98 మందిని అమర రాజా కంపెనీలో ఉద్యోగాలకు ఎంపిక చేశారు. ఈ కార్యక్రమానికి ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ ముఖ్య అతిథి హాజరై మాట్లాడుతూ...అమర రాజా కంపెనీ దేశంలో ప్రముఖ సంస్థల్లో ఒకటని, ఇలాంటి సంస్థల్లో ఉద్యోగం పొందడం చాలా గర్వకారణమన్నారు. ఈ జాబ్‌మేళాలో పాల్గొన నిరుద్యోగులు తమ జీవితాలను మార్చుకోవాలని, కంపెనీలో కష్టపడి పనిచేస్తే మంచి అవకాశాలు లభిస్తాయన్నారు. నిరుద్యోగులను ఉద్యోగులుగా మారుస్తూ సహకరించడం తన ప్రాధాన్యతన్నారు. అమర రాజా కంపెనీ ప్రతినిధి కళ్యాణ్ మాట్లాడుతూ...ప్రొజెక్టర్ ద్వారా కంపెనీ చరిత్రను , అందులోని వివిధ విభాగాలను వివరించానన్నారు. కంపెనీ ప్రయోజనాలు, నిబంధనలు, నియామాలపై అవగాహన కల్పించారు. అనంతరం ఇంటార్వ్యూలలో ఎంపికైన 98 మందికి నియామక ఉత్తర్వులను అందజేశారు. అదే విధంగా కంపెనీ ప్రతినిధులకు ఎంపీ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. అలాగే ఉద్యోగాలకు ఎంపికైన వారు ఎంపీకి కృతజ్ఞతలు తెలియజేశారు.

02ATP27_02ATP27.qxd 22-12-2024 PM 10:36 Page 1



## వివాహ కార్యక్రమాల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే కాపు రామచంద్రారెడ్డి

**రాయదుర్గం టౌన్ డిశంబర్ 22 (ప్రభాతవార్త)**



రాయదుర్గం నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి బళ్ళారి పట్టణం నందు మరియు రాంపురం గ్రామము నందు జరిగిన పలు వివాహ శుభకార్యక్రమాల్లో పాల్గొన్నారు. వివాహ కార్యక్రమంలో పాల్గొని నూతన వధూవరులను నిండూ నూరేళ్ల ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో బోయ ఎం. వన్నూరస్వామి, రాళ్ళతిమ్మరెడ్డి, సర్పంచ్లు శ్రీనివాసులు రెడ్డి, పాటిల్ సందీప్ గౌడ, విజయ్ గౌడ, ఉమేష్ గౌడ,నల్ల బండ్ల వం(డప్ప, ఖాసీంపిర, వెంకటేష్ రెడ్డి,లోకేష్, పాల్గొన్నారు.

## వైయస్సార్సీపి డాక్టర్స్ వింగ్ జిల్లా అధ్యక్షుడిగా బొమ్మయ్య నియామకం

**కంబదూరు డిసెంబర్ 22 ప్రభాతవార్త:**

వైఎస్ఆర్ సీపీ డాక్టర్స్ వింగ్ అనంతపురం జిల్లా అధ్యక్షుడిగా కంబదూరు కు చెందిన ఆర్.ఎం.పి డాక్టర్ బొమ్మయ్య ను వైసిపి అధిష్టానం నియమించింది. ఈ సందర్భంగా బొమ్మయ్యను స్థానిక వైసీపీ నాయకులు ఆదివారం ఘనంగా సన్మానించారు. బొమ్మయ్య మాట్లాడుతూ నాపై నమ్మకం ఉంచి డాక్టర్స్ వింగ్ జిల్లా అధ్యక్షునిగా ఎంపిక చేసినందుకు అధినేత జగన్ మోహన్ రెడ్డికి సహకరించిన జిల్లా అధ్యక్షులు అనంత వెంకట్రామిరెడ్డి , కళ్యాణ దుర్గం నియోజకవర్గం ఇంచార్జ్ తలారి రంగయ్య కు పార్టీ నాయకులకు కృతజ్ఞతలు తెలియజేశారు. పార్టీ బలోపేతానికి ఎల్లవేళలా కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి గుద్దెళ్ల నాగరాజు, ఎంపీపీ లక్ష్మీదేవమ్మ భీమేష్, మండల కన్వీనర్ బాలరాజు, నీలి శంకరప్ప , ఎంపీటీసీ కుమార్, నియోజకవర్గం మైనార్టీ అధ్యక్షులు దాదు, కదిరిదేవరపల్లి హనుమంత రాయుడు, రాజు ,నాగార్జున తదితర నాయకులు పాల్గొన్నారు.

## చిత్తశుద్ధితో రోడ్డు ప్రమాదాల నియంత్రణకు కృషి చేస్తున్న అనంత పోలీసులు

**రోడ్డు భద్రత ఉల్లంఘనలపై చర్యలతో పాటు హెల్మెట్ ధరించని వాహన చోదకుల కోసం విన్నూత్నంగా హెల్మెట్లు కొనిస్తున్న సీఐ**

**రాయదుర్గం రూరల్, డిసెంబర్ 22 ప్రభాతవార్త:**



ఉచిత హెల్మెంట్లు అందిస్తున్న సీఐ జయనాయక్

జిల్లా ఎస్పీ పి. జగదీష్ ఐసిఎస్ ఆదేశాలతో అనంత పురం జిల్లాలో పోలీసులు చిత్త శుద్దితో రోడ్డు ప్రమాదాల నియంత్రణకు కృషి చేస్తున్నారు. ప్రజల ప్రాణాలు, భద్రతే ధ్యేయంగా రోడ్డు ప్రమాదాల నియంత్రణకు జిల్లాలో పోలీసులు ఎలా పనిచేస్తున్నారో రాయదుర్గం అర్బన్ సీఐ జయనాయక్ చేపట్టిన చర్యలు ఇందుకు నిదర్శనం. రోడ్డు భద్రత ఉల్లంఘనదారులపై ఒక వైపు జరిమానా లు విధించి ఈ చలానాలు జారీ చేస్తూనే మరో వైపు అవగాహన కల్పిస్తున్నా రు. ఇంకో వైపు తమ జేబు నుండి డబ్బులు వెచ్చించి హెల్మెంట్లు సైతం అందజేస్తున్నారు. ప్రజలు, పోలీసులతో సహకరించాలని కోరుతున్నారు. ప్రతి రోజు ఏదో ఒక రద్దీగా ఉన్న కూడలికి తన సిబ్బందితో వెళ్లి వాహనాలు తనిఖీలు చేపట్టి రోడ్డు సేఫ్టీ నిబంధనల అమలుపై దృష్టి పెట్టారు. డ్రైవింగ్ లైసెన్సులు లేకుండా, ఆర్సీలు లేకుండా వాహనాలు తిరగరాదని, త్రిబుల్ డ్రైవింగ్, రాంగ్ పార్కింగ్‌లకు దూరంగా ఉండాలన్నారు. ఓవర్ లోడ్‌తో ఆటోలలో ప్రయాణికులను తరలించరాదన్నారు. మద్యం సేవించి వాహనాలు నడపరాదన్నారు. నెంబర్ లేని వాహనాలు వెళ్లడం, ఆపోజిట్ రూట్‌లో పోవడం, ర్యాష్ డ్రైవింగ్‌లు నిషేదమన్నారు. రోడ్డు భద్రతా ఉల్లంఘనలపై చర్యలతో పాటు హెల్మెంట్ ధరించని వాహన చోదకుల కోసం విన్నూత్నంగా సమీపంలో హెల్మెంట్ దుకాణం ఏర్పాటు చేయించి హెల్మెంట్లు కొన్నించి పంపుతున్నారు. తన జేబు నుండి డబ్బు వెచ్చించి కొందరికి ఉచితంగా హెల్మెంట్లు అందజేస్తూ సామాజిక సేవలో నిమగ్నమైయారు. సీఐ చర్యలకు స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## వివాహ వేడుకల్లో పాల్గొన్న మునిసిపల్ చైర్ పర్సన్



వివాహ వేడుకలకు హాజరైన మున్సిపల్ చైర్ పర్సన్ పోరాల శిల్ప

**రాయదుర్గం టౌన్ డిసెంబర్ 22 ప్రభాతవార్త**

పట్టణంలోని సీతారామాంజనేయ కల్యాణమంటపంలో రాయదుర్గం మున్సిపల్ చైర్ పర్సన్ పోరాల శిల్ప ముఖ్య అతిథులగా హజురై పలు వివాహ వేడుకల్లో హాజరై నూతన వదువరులను ఆశీర్వదించి ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో సుఖసంతోషాలతో వందేళ్లు పిల్లా పాపలతో వర్ధిల్లాలని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో స్నేహితులు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం

**కళ్యాణదుర్గం, డిసెంబర్ 22 ప్రభాతవార్త**

పట్టణములోని లిటిల్ రోజెస్ ఉన్నత పాఠశాల ఆవరణలో ఆదివారం ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించారు. స్థానిక లయన్స్, క్లబ్ పుష్పగిరి కంటి ఆసుపత్రికడప సంయుక్త ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కంటి వైద్య నిపుణులు డాక్టర్ . మంజునాథ్, డాక్టర్. చిన్నమల్లి కంటి రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించి కంటి శుక్లాలు ఉన్న కంటి రోగులను ఉచిత శాస్త్ర చికిత్సల కోసం ఎంపిక చేశారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ అధ్యక్షులు పగడాల మల్లికార్జున మాట్లాడుతూ కంటి శుక్లాలు ఉన్న రోగులను ఆసుపత్రి ప్రత్యేక వాహనంలో ఉచితంగా కడప పుష్పగిరి కంటి ఆసుపత్రికి తీసుకువెళ్లి ఉచితంగా శస్త్ర చికిత్సలు చేసి తిరిగి గమ్యస్థానాలకు చేరుస్తామని తెలిపారు. అలాగే కంటి అద్దాలు కూడా ఉచితంగా అందజేస్తామని తెలిపారు. కంటి వైద్య శిబిరంలో కళ్యాణ్ దుర్గం నియోజకవర్గ వ్యాప్తంగా వందలాది మంది కంటి రోజులు పాల్గొన్నారు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ప్రధాన కార్యదర్శి కంబాల తిమ్మారెడ్డి జోనల్ చైర్మన్ జ్ఞాన భారతి రమేష్ బాబు, లయన్ మాచన్న, లయన్ వెంకట లక్ష్మయ్య, లయన్ రమేష్ , విశ్రాంత ఆంగ్ల ఉపన్యాసకులు మల్లికార్జున, ప్రభాకర్ పాల్గొన్నారు.

## వధూవరులను ఆశీర్వదించిన వాల్మీకి సంఘం అధ్యక్షులు



వధూవరులతో వాల్మీకి సంఘం అధ్యక్షులు.

**డి.హీరేహాళ్, డిసెంబర్ 22 ప్రభాతవార్త:**

రాయదుర్గం నియోజకవర్గం వాల్మీకి సంక్షేమ సేవా సమితి అధ్యక్షులు నాయకుల బండి క్రిష్టప్ప వివాహ వేడుకల్లో పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు. ఆదివారం గుమ్మఘట్ట మండలంలోని రంగసముద్రం గ్రామంలో జరిగిన నరసింహయ్య వారి పెండ్లి పిలుపుమేరకు ఆ సంక్షేమ సేవా సమితి సభ్యులు, మిత్రులతో కలిసి వివాహ కార్యక్రమంలో పాల్గొన్నారు. హనుమంతు దంపతుల ఆహ్వానం మేరకు ఈ కార్యక్రమంలో పాల్గొని నూతన దంపతులు ఆంజినేయులు, సరస్వతిని దీవించి కానుకలు అందజేశారు. ఈ నేపథ్యంలో ఆయన మీ వివాహ జీవితం సుఖ సంతోషాలతో సాగాలని, ఎలాంటి గొడవలకు తావివ్వకుండా మీ జీవితానికి మీరే బంగారు బాటలు వేసుకోవాలని ఆయన వధూవరులకు సూచించారు. మూడుముళ్ల బంధంతో ఒక్కటైన మీ దాంపత్య బంధం మీ ముందు తరాల వారికి ఆదర్శంగా నిలవాలని ఆయన నూతన దంపతులకు తెలిపారు. ఈ వివాహ కార్యక్రమంలో ఆయన వెంట వాల్మీకి సంక్షేమ సేవా సమితి ప్రధాన కార్యదర్శులు తలారి రాజప్ప, మీడియా సలహాదారులు తలారి మల్లయ్య, అజయ్‌టైలర్ రఘు, మిత్రులు న్యాయవాధి సూర్యజాన్సన్, కెఈబి ఏఈ కుమార్, శివానందప్ప పాల్గొన్నారు.

## వికలాంగుడికి విరాళం వితరణ

**-వాల్మీకి సంఘం అధ్యక్షులు**



విరాళం అందజేస్తున్న వాల్మీకి సంఘం అధ్యక్షులు

**డి.హీరేహాళ్, డిసెంబర్ 22 ప్రభాతవార్త:**

రాయదుర్గం నియోజకవర్గం వాల్మీకి సంక్షేమ సేవా సమితి అధ్యక్షులు నాయకుల బండి క్రిష్టప్ప కృత్రిమ కాళ్లు అమర్చుకునేందుకు వికలాంగుడికి విరాళం వితరణ చేశారు. ఆదివారం రాయదుర్గం పట్టణంలోని అధ్యక్షుల వారి నివాసంలో ఆ సేవా సమితి కోశాధికారి నాయకుల బండి చంద్రశేఖర్, ప్రధాన సలహాదారులు తలారి రాజప్ప, సభ్యులతో కలిసి రెండు కాళ్ళులేని వికలాంగుడు రేవల్లి వెంకటేశులు కు రూ.9,100లు విరాళం అందజేశారు. బళ్లారికి చెందిన బాధిత వికలాంగుడు ఇళ్లల్లో శుద్దిజల యంత్రాలను అమరుస్తూ, మరమ్మత్తులకు వచ్చిన యంత్రాలను బాగు చేస్తూ బార్య, ఇద్దరు కూతుళ్ల ఉన్న తన కుటుంబాన్ని పోషించుకునేవాడని వాల్మీకి సంఘం అధ్యక్షుడికి వివరించాడు. విధి నిర్వహణలో భాగంగా 2023లో కర్ణాటకలోని ఇతర ప్రాంతాలకు వెళ్లేందుకు బళ్లారి రైల్వే స్టేషన్లో అమరావతి ఎక్స్‌ప్రెస్ ఎక్కుతుండగా ప్రమాదవశాత్తు జారి కింద పడటంతో రైలు ప్రమాదంలో రెండు కాళ్లు పోగొట్టుకున్నానని, రెండు కాళ్లకు కృత్రిమ కాళ్ల ఏర్పాటుకు డబ్బు అవసరం ఉందని బాధితుడు తెలిపారు. అందుకు స్పందించిన వాల్మీకి సంఘం అధ్యక్షులు బాధితుడి కోరిక నెరవేరేందుకు తన వంతు సహాయం అందిస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆ సేవా సమితి మీడియా సలహాదారులు తలారి మల్లయ్య, సభ్యులు అజయ్‌టైలర్ రఘు, మిత్రులు కేఈబిఏఈ కుమార్, శివానందప్ప పాల్గొన్నారు.

## లేపాక్షి ఆలయాన్ని సందర్శించిన ఋషికేష్ స్వామీజీ



భోజనం వడ్డిస్తున్న స్వామీజీ

**లేపాక్షి, డిసెంబర్ 22 ప్రభాతవార్త**

లేపాక్షి వీరభద్రస్వామి దేవాలయాన్ని ఋషికేష్ శృంగేరి పీఠాధిపతి సచ్చిదానందతీర్థస్వామి ఆదివారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆలయంలోని శిల్పాలు, చిత్రకళలు చూసి ఆశ్చర్యం వ్యక్తం చేశారు. భారతదేశంలో ఎక్కడ లేని విధంగా శిల్ప, చిత్రకళలకు లేపాక్షి వీరభద్ర ఆలయం నిలయమన్నారు. అనంతరం స్వామీజీ దుర్గాదేవి, వీరభద్రస్వాములకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వీరభద్ర అన్నదాన భవనాన్ని సందర్శించి భక్తులను ఆశీర్వదించారు. ఆయన వెంట అమలాపురం మణిశర్మ, హోసూర్ దత్తాత్రేయ మఠం నిర్వాహకులు కేశవమూర్తి, గోరంట్ల దేవపీఠం దేవరాజుస్వామీజీ, విశ్వహిందూపరిషత్ నాయకులు సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## నవోదయలో పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం




కార్యక్రమంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు

**లేపాక్షి, డిసెంబర్ 22 ప్రభాతవార్త**

లేపాక్షి జవహర్ నవోదయ విద్యాలయంలో పూర్వ విద్యార్థులు ఆదివారం అపూర్వ సమ్మేళనం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో పూర్వ విద్యార్థులు అల్యూమిని విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులకు క్రికెట్ టోర్నమెంట్‌ను నిర్వహించారు. పూర్వ విద్యార్థులు కళా ప్రదర్శన నిర్వహించారు. ఆ కళలు విద్యార్థులకు ఆదర్శనీయంగా వున్నట్లు పలువురు ప్రశంసించారు. అదేవిధంగా పాఠశాలలు మల్టీపర్పస్ హాల్, పునరుద్దరణ కార్యక్రమాలను వారు పరిశీలించారు. నవోదయ విద్యాలయంలో మౌళిక సదుపాయాలను కల్పించేందుకు పూర్వ విద్యార్థులు చేస్తున్న కృషి అమోఘమని ప్రిన్సిపాల్ నాగరాజు పేర్కొన్నారు.

## లేపాక్షి శిల్పకళ అద్భుతం

**-సంగీత దర్శకుడు ఆర్‌పి పట్నాయక్**



ఆలయ చరిత్రను తెలుసుకుంటున్న దృశ్యం

**లేపాక్షి, డిసెంబర్ 22 ప్రభాతవార్త**

ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన శ్రీదుర్గాపాపనాశేశ్వర వీరభద్రస్వామి దేవాలయాన్ని ఆదివారం సినీ సంగీత దర్శకుడు ఆర్‌పి పట్నాయక్ కుటుంబసభ్యులు కలిసి సందర్శించారు. ఆలయ మర్యాదలతో ఆలయ అర్చకులు లక్ష్మీనరసింహాశర్మ, శ్రీనివాస్‌కుమార్‌లు ఆలయంలోకి స్వాగతం పలికారు. అనంతరం దేవాలయంలోని చవితి వినాయకుడు, ఏడు శిరస్సుల నాగేంద్రుడు, అర్థాంతరంగా ఆగిపోయిన కళ్యాణమండపం, సీతమ్మపాదం, నాట్యమండపంలోని శిల్పాలు, చిత్రాలు చూసి ఆశ్చర్యం వ్యక్తం చేశారు. అనంతరం దుర్గ, వీరభద్రస్వాములకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవాలయం అతిథి మర్యాదలతో వారిని సత్కరించారు.

## మాట ఇస్తే మరువరు పని అయ్యే వరకు వదిలిపెట్టరు

**- బాలికల వసతి గృహానికి గెట్, మినరల్ ప్లాంట్‌లు అందుబాటులోకి - వారంతో అందుబాటులోకి తీసుకురావడంతో విద్యార్థులు వారి తల్లి తండ్రులు హర్షం**

**కళ్యాణదుర్గం టౌన్, డిసెంబర్ 22 ప్రభాతవార్త:**




ఎమ్మెల్యే సహకారంతో నూతనంగా ఏర్పడిన మినరల్ ప్లాంట్‌లు

కళ్యాణదుర్గం శాసనసభ్యులు అమిలినేని సురేంద్రబాబు పని తీరుపట్ల నియోజకవర్గం ప్రజలు జేజేలు పలుకుతున్నారు. మాట ఇస్తే మరువు పని అయ్యే వరకు వదిలిపెట్టరు అన్న విధంగా ఆయన పనితీరు భేష్ అంటున్నారు. అందులో భాగంగానే వారం క్రితం కళ్యాణదుర్గం ఎస్సీ బాలికల వసతిగృహాల్లో ఆకస్మిక తనిఖీ చేపట్టారు. కటికనేలపై కూర్చొని విద్యార్థులతో సమస్యలు అడిగి తెలుసుకున్నారు. సార్ మాకు హాస్టల్‌కు గేటు లేదు మరియు సెక్యూరిటి సమస్య మరియు కుక్కలు అన్ని లోపలికి వచ్చి ఇబ్బందులు పడుతున్నట్లు విద్యార్థులు ఎమ్మెల్యే వద్ద వాపోయారు. ఇంకా తల్లి అని అడిగారు మాకు తాగడానికి మంచి నీళ్ల లేవుసార్, మాకు మినరల్ వాటర్ కావాలని విద్యార్థులు తెలిపారు. స్పందించిన ఎమ్మెల్యే మీకు వారం రోజుల్లో హాస్టల్‌కు గేటు వేయిస్తాము, తాగడానికి రెండు మినరల్ వాటర్‌ప్లాట్స్ ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. హామీలో భాగంగా ఖచ్చితంగా వారం రోజుల్లో గేటును వేశారు. మినరల్ వాటర్ ప్లాంట్స్ రెండు ఏర్పాటు చేశారు. దీంతో విద్యార్థులు ఆనందంపట్టలేక పోయారు. మా పిల్లలు అడిగిన వెంటనే సౌకర్యాలు కల్పించినందుకు సంతోషంగా ఉందని విద్యార్థుల తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు. గత ఎన్నికల ప్రచారంలో కొందరికి ఇచ్చిన హామీలల్లో భాగంగా గెలిచిన తర్వాత విరాళాల రూపంలో కూడా వారికి ఫోన్ చేసి వారి పనులుచేసి మరీ మాటనిలబెట్టుకున్న నాయకుడు అమిలినేని సురేంద్రబాబు అన్నారు. గత కళ్యాణదుర్గం చరిత్రలో ఇలాంటి ఎమ్మెల్యే రాలేదని, మంచి ప్రభుత్వంలో మంచి ఎమ్మెల్యే దొరకడం ఈ ప్రాంత వాసులు చేసుకున్న అదృష్టం అని పలువురు మేధావులు అంటున్నారు.

## ప్రారంభమైన తేరు(రథం) మరమ్మత్తుల పనులు

**రథోత్సవంలోపు కొత్త రూపుతో రథం**

**కళ్యాణదుర్గం టౌన్, డిసెంబర్ 22 ప్రభాతవార్త:**



మరమ్మత్తుల పనులు జరుగుతున్న దృశ్యం

కళ్యాణదుర్గం కోటలో వెలసిన శ్రీ పట్టాబిరామ స్వామి దేవాలయానికి సంబంధించిన తేరు (రథం)యొక్క మరమ్మత్తుల పనులు ప్రారంభమైయ్యాయి. వీటి పనులను ఎప్పటికప్పుడు ఆలయ కమిటి చైర్మెన్ దేవినేని అవినాష్ పర్యావేక్షిస్తున్నారు. రానున్న రథోత్సవంలోపు ఈ రథం మరమ్మతులు పనులు పూర్తిచేసి కొత్త రూపుతో రథం నిర్వహిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.

## ముస్లిం యువత అన్ని రంగాల్లో రాణించాలి

**- ముస్లిం సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఖలందర్**

**అమరాపురం డిసెంబర్ 22 ప్రభాతవార్త**



సమావేశమైన ముస్లిం యువత

ముస్లిం యువత అన్ని రంగాల్లో రాణించాలని ముస్లిం సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఖలందర్ పేర్కొన్నారు. మండల కేంద్రంలో ఆదివారం జరిగిన ముస్లిం యువత సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైనారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముస్లిం యువత కేవలం చేతివృత్తులకే పరిమితం కాకుండా మంచి విద్యను అభ్యసించి ఉన్నత ఉద్యోగాల్లో స్థిరపడాలన్నారు. పాఠశాలలకు దూరంగా ఉన్న ముస్లిం పిల్లలకు విద్య యొక్క గొప్పదనాన్ని తెలియచేసి చదువుకునేందుకు వారిని ప్రోత్సహించాలన్నారు. ముస్లిం మైనారిటీల కోసం ప్రభుత్వం అందిస్తున్న సదుపాయాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. సేవా కార్యక్రమాల్లో సైతం పాల్గొని సమాజ నిర్దేశకులుగా మారాలన్నారు. ఈ కార్యక్రమంలో ముస్లిం సంక్షేమ సంఘం నాయకులు హిదాయత్ , షబ్బీర్ , రాహిత్ , బాబా ఫకృద్దీన్, ఇబ్రహీం, సాదఖ్, శర్మాస్ , దాదాపీర్, తాహిర్, బాబా, తదితరులు పాల్గొన్నారు.

## నియోజకవర్గంలో రైతుల కోసం శ్రమిస్తున్న కూటమి ప్రభుత్వం

**అమరాపురం డిసెంబర్ 22 ప్రభాతవార్త**



నాగోనపల్లి మంజునాథ్

మడకశిర నియోజకవర్గంలో రైతుల అభివృద్ధి కోసం కూటమి ప్రభుత్వం కృషి చేస్తున్నట్లు యువరైతు, టిడిపి యువ నాయకుడు నాగోనపల్లి మంజునాథ్ తెలిపారు. ముఖ్యంగా మడకశిర నియోజకవర్గంలో మడకశిర ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ గుండుమల తిప్పేస్వామిల ఆధ్వర్యంలో రైతుల కోసం హంద్రీనీవా బైపాస్ కెనాల్ ఏర్పాటుకు మరియు రత్నగిరి రాళ్లపల్లి రిజర్వాయర్ ఏర్పాటుకు ప్రభుత్వ అనుమతి తో పాటు సెరికల్చర్ ద్వారా రైతులకు షెడ్ల నిర్మాణం మరియు పాడి రైతులకు గో షెడ్లు ఏర్పాటు మరియు అమరాపురం నందు వక్క తమలపాకు రైతులకు మార్కెట్ సౌకర్యార్థం స్థల పరిశీలనతో పాటు త్వరితగతిన ఏర్పాటుకు కృషి చేయడానికి అధికారులు అన్ని ఏర్పాటు చేస్తున్నారు ఇలాంటి అనేక సంక్షేమ పథకాలను రైతులకు అందిస్తున్న కూటమి ప్రభుత్వానికి నేడు రైతు దినోత్సవం సందర్భంగా ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలియజేశారు. అదేవిధంగా మడకశిర నియోజకవర్గ రైతులకు రైతు దినోత్సవం సందర్భంగా ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు.

## 50 పడకల ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు ఇక శుద్ధ తాగునీరు

**- మినరల్ వాటర్ ప్లాంటును అందించిన రెన్యూ ప్రైవేటు లిమిటెడ్ కంపెనీ**

**ఉరవకొండ, డిసెంబర్ 22 ప్రభాతవార్త**



ప్రభుత్వ కమ్యూనిటీ ఆసుపత్రికు రెన్యూ ప్రైవేటు లిమిటెడ్ కంపెనీ అందించిన మినరల్ వాటర్ ప్లాంటు దృశ్యం

నియోజకవర్గ కేంద్రమైన ఉరవకొండ పట్టణంలోని 50 పడకల ప్రభుత్వ కమ్యూనిటీ ఆసుపత్రిలో రోగులు, వారి సహాయకులకు ఇకపై శుద్ధ తాగునీరు అందనుంది. రెన్యూ ప్రైవేటు లిమిటెడ్ కంపెనీ లక్షలాది రూపాయలు విలువ చేసే శుద్ధ నీటి ప్లాంటును ఆసుపత్రికి అందించగా దాన్ని ప్రస్తుతం ఏర్పాటు చేస్తున్నారు. ఆసుపత్రి నూతన భవన సముదాయం నిర్మాణం జరిగినప్పటి నుండి ఆసుపత్రిలో రోగులకు సరైన నీటి వసతి లేకపోవడంతో ఇబ్బందులు పడాల్సి వచ్చేది. ఈ విషయాన్ని గమనించిన రెన్యూ ప్రైవేటు లిమిటెడ్ కంపెనీ శుద్ధ నీటి ప్లాంటును అందించింది. ఇదివరకే సదరు కంపెనీ ఆసుపత్రి ఆవరణంలో రోగులు, వారి సహాయకులు కూర్చోవడానికి వీలుగా 10 ఛైర్లు, రాత్రిళ్ళు వెలుగుల కోసం 5 సోలార్ లైట్లను ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే.

## సీపీఎం పార్టీ జిల్లా మహాసభలను జయప్రదం చేయండి

**-ప్రాంతీయ కార్యదర్శి ఎ.రంగారెడ్డి, మండల కార్యదర్శి ఎన్.మధుసూదన్**

**ఉరవకొండ, డిసెంబర్ 22 ప్రభాతవార్త**



విలేఖరులతో మాట్లాడుతున్న ప్రాంతీయ కార్యదర్శి ఎ.రంగారెడ్డి, మండల పార్టీ కార్యదర్శి ఎన్.మధుసూదన్

ఈనెల 23, 24 తేదీల్లో రెండు రోజులపాటు జరిగే సీపీఎం పార్టీ జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని ఆ పార్టీ ప్రాంతీయ కార్యదర్శి ఎ.రంగారెడ్డి, మండల కార్యదర్శి ఎన్.మధుసూదన్ పిలుపునిచ్చారు. పట్టణంలోని స్థానిక పార్టీ కార్యాలయంలో ఆదివారం వారు విలేఖరులతో మాట్లాడారు. పార్టీ జిల్లా కార్యదర్శి వి.రాంభూపాల్ ఆధ్వర్యంలో జరిగే మహాసభల్లో నగరంలో ప్రదర్శన, బహిరంగ సభ కొనసాగుతుందని ఈ మహాసభలకు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీనివాసరావుతోపాటు కేంద్ర కమిటీ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే గఫూర్, బి.వి.రాఘవులు ముఖ్య అతిధులుగా హాజరవుతారన్నారు. మహాసభల్లో జిల్లాలో రైతులు, వ్యవసాయ కార్మికులు, ప్రజలు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలపై చర్చించి వాటి పరిష్కారానికి రాబోవు మూడు సంవత్సరాల కాలంలో చేపట్టాల్సిన ఉద్యమ కార్యచరణను ప్రకటించడం జరుగుతుందన్నారు. మహాసభలకు ఉరవకొండ ప్రాంతం నుండి రైతులు, కార్మికులు, ప్రజలు పెద్దఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు.

## అయ్యప్పస్వామి ఆలయంలో అన్నదానికి రూ.10,116 విరాళం

**-అందించిన కర్నాటక రాష్ట్రం హోసపేట వాసి నిర్మల పాలాక్షి**

**-ఆలయంలో భక్తిశ్రద్ధలతో కొనసాగిన పడిపూజా కార్యక్రమం**



అయ్యప్పస్వామి ఆలయంలో మాలదారులకు అన్నదానం నిర్వహిస్తున్న దృశ్యం

**ఉరవకొండ, డిసెంబర్ 22 ప్రభాతవార్త**

పట్టణంలోని అయ్యప్పస్వామి ఆలయంలో నిత్యన్నదాన కార్యక్రమానికి కర్నాటక రాష్ట్రం హోసపేటకు చెందిన నిర్మల పాలాక్షి అనే భక్తురాలు 10,116 రూపాయలు విరాళం అందించారని అన్నదాన కమిటీ బాధ్యులు, పంచాయతీరాజ్ మడకశిర డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ మీనుగ వెంకటేశులు ఆదివారం తెలిపారు. నిత్యన్నదాన కార్యక్రమానికి ప్రతిరోజూ కూరగాయలను నున్నా బాలాజీ, ఆకుకూరలను మీనుగ లాలుస్వామి, పెరుగును లక్ష్మి మిల్క్ డైరీ మారుతి, శ్రీజ పాలను అందిస్తున్నారని వివరించారు. అన్నదాన కార్యక్రమానికి సహకరిస్తున్న వారందరికీ అయ్యప్ప కృపా కటాక్షాలు లభించాలని ప్రార్థిస్తున్నామన్నారు. కాగా ఆలయంలో పడిపూజ కార్యక్రమం భక్తిశ్రద్ధలతో నిర్వహించగా మాలదారులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అయ్యప్పస్వామిని కీర్తిస్తూ భజనలు నిర్వహించారు.

## వైఎస్సార్‌సీపీ పంచాయతీరాజ్ విభాగం జిల్లా అధ్యక్షుడిగా బి.యోగేంద్రరెడ్డి

**ఉరవకొండ, డిసెంబర్ 22 ప్రభాతవార్త**



బి.యోగేంద్రరెడ్డి

వైఎస్సార్‌సీపీ పంచాయతీరాజ్ విభాగం జిల్లా అధ్యక్షుడిగా మండల పరిధిలోని నెరమెట్ల గ్రామ సర్పంచ్, ఆ పార్టీ సీనియర్ నాయకుడు బి.యోగేంద్రరెడ్డి నియమితులయ్యారు. ఈ మేరకు పార్టీ అధ్యక్షుడు వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి ఉత్తర్వులు వెలువరించారు. ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టి ప్రజలకు అండగా నిలిచేందుకుగాను క్షేత్రస్థాయిలో పార్టీను మరింత బలోపేతం చేయడంలో భాగంగా పార్టీ అధినేత ఈ నియమకాలు చేపట్టినట్లు పార్టీ కేంద్ర కార్యాలయం తెలిపింది. ఈ సందర్భంగా బి.యోగేంద్రరెడ్డి మాట్లాడుతూ తనపై నమ్మకముంచి అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తానని పేర్కొన్నారు. ఈ సందర్భంగా పార్టీ అధ్యక్షులు వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి, జిల్లా పార్టీ అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి, నియోజకవర్గ ఇంచార్జ్ వై.విశ్వేశ్వరరెడ్డి, ఎమ్మెల్సీ, శాసన మండలి ప్రివిలేజ్ కమిటీ ఛైర్మెన్ వై.శివరామిరెడ్డికు కృతజ్ఞతలు తెలిపారు.

03ATP22_03ATP22.qxd 22-12-2024 PM 11:06 Page 1



## పురుగుల మందు తాగి యువతి ఆత్మహత్య.



మృతి చెందిన మేఘున

తనకల్లు, డిసెంబర్ 22 ప్రభాతవార్త: తనకల్లు మండలంలోని తుమ్మల వాండ్లపల్లి గ్రామానికి చెందిన మేఘున (15) ఆమె అనారోగ్యంతో( కడుపు నొప్పి) బాధపడుతూ 16వ తేదీన ఇంట్లో ఎవరు లేని సమయంలో పురుగల మందు తాగి ఆత్మహత్య ప్రయత్నం చేసింది. ఆమె నిన్నటి దినం క ర్నూలు జనరల్ హాస్పెటల్ నందు చికిత్స పొందుతూ మరణించినది. ఈ విషయంలో ఆమె తండ్రి గోవిందప్ప ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసు కుని పోస్ట్మార్టం దర్యాప్తు ప్రారంభించడం జరిగిందని ఎస్సై గోపి తెలిపారు.

## హైందవ శంఖారావాన్ని విజయవంతం చేయండి




పోస్టర్లను ఆవిష్కరిస్తున్న బిజెపి నాయకులు

ఓబుళదేవరచెరువు, డిసెం బర్ 22, ప్రభాతవార్త : జనవరి 5న విజయవాడలో జరిగే హైందవ శంఖారావం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని బిజెపి నాయకులు పిలుపునిచ్చారు. మండల కేంద్రంలోని అంబేద్కర్ కూడలిలో శంఖారావం పోస్టర్ల ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బిజెపి నాయకులు నాగేశ్వరయ్య, చంద్రశేఖర్, రంగారెడ్డి, డాక్టర్ హరి, నరేష్ బాబు, నీలకంఠ రెడ్డి, ఆంజనేయులు,గందోడి రాము,డాక్టర్ తిప్పన్న, బాలు పలువురు మాట్లాడుతూ... జనవరి 5వ తేదీన విజయవాడలో హైందవ శంఖారావం పేరుతో భారీ బహిరంగ సభ నిర్వహిస్తున్నా రన్నారు. కావున ఈ కార్యక్రమానికి హిందూమతస్తులందరూ అధిక సంఖ్యలో పాల్గొని దిగ్విజయం చేయాలని వారు కోరారు.

## వశిష్ట పాఠశాలలో గణిత దినోత్సవం

ఓబుళదేవరచెరువు, డిసెంబర్ 22, ప్రభాతవార్త : మండల కేంద్రంలోని వశిష్ట ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో ఆదివారం క రస్పాండెంట్ పిట్టా శివశంకర్ రెడ్డి ఆధ్వర్యంలో గణిత శాస్త్ర దినోత్స వం నిర్వహించారు. గణిత శాస్త్ర పితామహుడు శ్రీనివాస రామానుజన్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని విద్యార్థులు గణిత శాస్త్ర నమూనాలను ప్రదర్శించారు. కదిరి ప్రభుత్వ పాఠశాలలో గణిత ఉపాధ్యాయుడు నాగిరెడ్డి న్యాయ నిర్నేతగా వ్యవహరించి ఉత్తమ నమూనాలను ఎంపిక చేసి బహుమతులను అందజేశారు. గణిత ఉపాధ్యాయుడు నాగిరెడ్డి మాట్లాడుతూ... గణిత మేధావి శ్రీనివాస్ రామానుజన్ గణిత శాస్త్రంలో చేసిన లెక్కలు, ఫార్ములాలు అందరిని ఆశ్చర్యపరచయన్నారు. ఆయన చేసిన సేవలను గుర్తించి భారత ప్రభుత్వం రామానుజన్ జయంతి డిసెంబర్ 22ను గణిత దినోత్స వంగా ప్రకటించిందన్నారు. అనంతరం గణిత ఉపాధ్యాయుడు నాగిరెడ్డిని పూలమాలలు శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ పావని, ఉపాధ్యాయులు గంగాధర్, మోహన్ రెడ్డి, మహేష్, సుప్రజ, నరేంద్ర వర్మ, సోమరాజు, భవాని, రమాదేవి తో పాటు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## పాఠశాలలో రికార్డులకు నిప్పు

### ఓడి చెరువు జడ్పీ హై స్కూల్ లో దుండగుల దుశ్చర్య సంఘటన స్థలాన్ని పరిశీలించిన ఎస్పీ రత్న



దగ్ధమైన రికార్డులు



వివరాలు అడిగి తెలుసు కుంటున్న ఎస్పీ రత్న

ఓబుళదేవరచెరువు, డిసెంబర్ 22, ప్రభాతవార్త : మండల కేంద్రంలోని జిల్లా ఉన్నత పాఠశాలలో గుర్తుతెలియని దుండగులు రికార్డులకు నిప్పు పెట్టి రికార్డులను దగ్ధం చేసిన సంఘటన చోటుచేసుకుంది. ఈ ఘటన శనివారం రాత్రి జరిగింది. అయితే ఆదివారం పాఠశాలకు సెలవు కావడంతో ఈ విషయం ఆలస్యంగా వెలుగులోకి వచ్చినట్లు తెలుస్తోంది. హెచ్ఎం. శోభారాణి, పాఠశాల కమిటీ చైర్మన్ శ్రీనివాసులు పోలీసులకు ఫిర్యాదు అందించారు. అనంతరం ఎస్సై మల్లికార్జున్ రెడ్డి పాఠశాలకు వెళ్లి పరిశీలించారు. శనివారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు సంబంధిత పాఠశాల రికార్డుల రూము తాళం పగలగొట్టి లోనికి ప్రవేశించే అక్కడ ఉన్న రికార్డులు,పరీక్షా పత్రాలకు నిప్పు పెట్టినట్లు గుర్తించారు. అనంతరం ఆది వారం సాయంత్రం ఎస్పీ వి రత్న, డిఎస్పి విజయ్ కుమార్ (క్రైమ్ బ్రాంచ్), సిఐ బాలసుబ్రహ్మణ్యంలు పాఠశాలకు చేరుకుని అక్కడ జరిగిన సంఘటనకు సంబంధించి వివరాలు సేకరించారు.

అనంతరం క్లూస్ టీం, డాగ్ స్క్వాడ్ అధికారులు అక్కడికి చేరుకుని దుండగుల ఆనవాళ్ళ కోసం పరిశీలన జరిపా రు. అయితే పాఠశాల రూముకు తాలాలు పగలగొట్టి దుండగులు లోనికి ప్రవేశించి రికార్డు లకు నిప్పు పెట్టడం,పరీక్ష పత్రాలను తగలబెట్టడంపై అటు అధికారులు ఇటు స్థానికులు విస్మయానికి గురవుతున్నారు. సంఘట నపై ఎస్పీ మాట్లాడుతూ... పాఠశాలలో జరిగిన దుశ్చర్య పై సంబంధించిన దుండగులను సాధ్యమైనంత త్వరగా పట్టుకొని అరెస్టు చేసి చట్టానికి అప్పజెప్తామన్నారు. ఎస్పీ వెంట ఎస్సై మల్లికార్జున్ రెడ్డి, పోలీసు సిబ్బంది ఉన్నారు.

## శ్రీ విజ్ఞాన్ సీబీఎస్ఈ పాఠశాల విద్యార్థుల కరాటే ప్రదర్శన

### కరాటే బెల్ట్ గ్రేడింగ్, డెమోస్ట్రేషన్ నిర్వహించిన మాస్టర్ షాకీర్




కరాటే విద్యార్థులకు ప్రశంశా పత్రాలను అందజేస్తున్న ప్రధానోపాధ్యాయురాలు

ఓబుళదేవరచెరువు, డిసెంబర్ 22, ప్రభాతవార్త : మండల కేంద్రానికి సమీపంలో ని శ్రీ విజ్ఞాన్ సీబీఎస్ఈ పాఠశాలలో కరాటే బెల్ట్ గ్రేడింగ్, డెమోస్ట్రేషన్ నిర్వహించిన మాస్టర్ షాకీర్ ఆధ్వర్యంలో ఆదివారం కరాటే ప్రదర్శన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథు లుగా స్కూల్ కరస్పాండెడ్ మస్తాన్, ప్రధానోపాధ్యాయురాలు డాక్టర్ లత, వైస్ ప్రిన్సిపాల్ ఫర్యాజ్, కోఆర్డినేటర్ సాధిక్ పాల్గొని కార్యక్రమాన్ని తిలకించారు. 3వ తరగతి నుంచి 9వ తరగతి వరకు చదువుతున్న విద్యార్థినీ విద్యార్థులు వారికి శిక్షణ ఇస్తున్న కరాటే మాస్టర్ షాకీర్ ఆధ్వర్యంలో బెల్ట్ టెస్ట్ గ్రేడింగ్ నిర్వహించారు. అందులో భాగంగా పంచెస్, కిక్స్, సెల్ఫ్ డిఫెన్స్, నాన్ చేక్స్, స్టిక్స్ పై విద్యార్థులు ప్రదర్శన ఇచ్చారు. అనం తరం 32 విద్యార్థులు వైట్ బెల్ట్ నుండి యెల్లో బెల్ట్ కి అర్హత సాధించినగా, యెల్లో బెల్ట్ నుండి ఆరంజ్ బెల్ట్ కి 15 మంది విద్యార్థులు, ఒక్క విద్యార్థి గ్రీన్ బెల్ట్ నుండి బ్లూ బెల్ట్ కి అర్హత సాధించారు. కరాటే విద్యార్థులకు కరస్పాండెడ్ మస్తాన్, ప్రధానోపాధ్యాయురాలు డాక్టర్ లత, వైస్ ప్రిన్సిపాల్ ఫర్యాజ్, కోఆర్డినేటర్ సాధిక్ బెల్ట్స్, ప్రశంషా పత్రాన్ని ముఖ్య అతిధిలు విద్యార్థులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## కరివేపాకు పంటను పరిశీలించిన ఎస్ఐ



రైతుతో మాట్లాడుతున్న ఎస్ఐ

పుట్లూరు, డిసెంబర్ 22 ప్రభాతవార్త

మండలంలోని చింతకుంట గ్రామంలో యలగాని భైరవేశ్వర సాగుచేస్తున్న కరివేపాకు పంటకు గుర్తుతెలియని వ్యక్తులు గడ్డికి పిచికారి చేసే మందు తన పొలానికి కొట్టారని పుట్లూరు పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. దీంతో ఎస్ఐ హేమాద్రి కరివేపాకు పంటను పరిశీలించారు. పంటపై అక్కడక్కడా మచ్చలు ఏర్పడినట్లు గమనించినట్లు తెలిపారు. ఈ విషయాన్ని ఉద్యానవనశాఖ అధికారులకు తెలియచేయడం జరిగిందని వారు పరిశీలించిన పిమ్మట తగు చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు.

## 864 కర్ణాటక మద్యం ప్యాకెట్లు స్వాధీనం



స్వాధీనం చేసుకున్న మద్యం ప్యాకెట్లను చూపుతున్న ఎస్ఐ

అమడగూరు, డిసెంబర్ 22 ప్రభాతవార్త

కర్ణాటక నుండి అక్రమంగా తరలిస్తున్న మద్యం ప్యాకెట్లు వాహనాల తనిఖీలో పట్టుబడినట్లు ఎస్ఐ వెంకటనారాయణ తెలిపారు. స్థానిక పోలీసుస్టేషన్‌లో ఆదివారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఎస్ఐ వివరాలు వెల్లడించారు. మండలంలోని మహమ్మదాబాద్ గ్రామానికి చెందిన కె.రాజు అనే వ్యక్తి కర్ణాటక నుండి అక్రమంగా మద్యాన్ని ఆంధ్రకు తరలించి అధిక ధరలకు విక్రయించాలని మోటర్‌సైకిల్‌పై తీసుకొస్తుండగా వాహనాల తనిఖీని పసిగట్టిన ముద్దాయి సంగీంతపల్లి గ్రామం వద్ద మద్యం, బైకును వదిలి పారిపోయాడన్నారు. దీంతో 864 కర్ణాటక మద్యం ప్యాకెట్లతో పాటు మోటర్‌సైకిల్‌ను స్వాధీనం చేసుకుని అతనిపై కేసు నమోదు చేయడం జరిగిందన్నారు. ప్రస్తుతం ముద్దాయి పరారీలో వున్నాడన్నారు. ఈ దాడుల్లో హెడ్‌కానిస్టేబుల్ జి.రాధాకృష్ణ, పోలీసుకానిస్టేబుళ్లు ఏ.విజయభాస్కర్, వి,గంగాధర్ పాల్గొన్నారు.

## జిల్లా ఎస్పీచే నేరాల నియంత్రణ జాగృతి జాతా



నేరాల నియంత్రణ జాగృతి జాతా ప్రారంభించి జాతాలో పాల్గొన్న జిల్లా ఎస్పీ డా.శోభారాణి

బళ్లారి, డిశంబర్22, ప్రభాతవార్త; జిల్లా పోలీసుశాఖచే నేరాల నియంత్రణ మాసాచరణ నేపథ్యంలో సైబర్ నేరాలు, రోడ్డు భద్రత, స్త్రీ, శిశు రక్షణ తదితర కేసుల నియంత్రణ గురించి సార్వజనికుల్లో జాగృతి కల్పించేందుకు జాగృతి జాతా కార్యక్రమాన్ని పోలీసు ఐజీపీ బి.ఎస్. లోకేష్‌కుమార్, జిల్లా ఎస్పీ డా.శోభారాణి, న్యాయమూర్తి రాజేష్‌హొసమనిలు పచ్చ జెండా ఊపి ప్రారంభించారు. జాగృతి జాతాలో వివిధ కాలేజీలకు చెందిన వందలాది మంది విద్యార్థునులు, ఎన్‌సీసీ కేడెట్లు, రెడ్‌క్రాస్ సంస్థ పదాధికారులు, రిటైర్డ్ ఆర్మీ సైనికుల సంఘం, తదితర సంఘాల పదాధికారులు పాల్గొన్నారు. ఈ జాతా నగరంలోని శ్రీ కనకదుర్గమ్మ దేవస్థానం సర్కిల్ నుంచి ప్రారంభమై వాల్మీకి సర్కిల్, అంబేడ్కర్ సర్కిల్, రాయల్ సర్కిల్ మీదుగా కొనసాగింది. సార్వజనికుల్లో రోడ్డు భద్రత, మహిళలు, పిల్లల సురక్షత, సైబర్ క్రైమ్ పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఇదే సందర్భంలో జిల్లా రెడ్ క్రాస్ సంస్థచే సురక్షిత ట్రాఫిక్ సంచారం పట్ల అవగాహన కల్పించేందుకు రోడ్డు ప్రమాదం జరిగితే తీసుకోవాల్సిన జాగ్రత్తలపై మార్క్ డ్రిల్ ప్రదర్శన జరుగగా, అనేక మంది ప్రజలు వీక్షించారు. ఈ సందర్భంలో సిరుగుప్ప డీయస్పీ వెంకటేష్, డీఏఆర్ డీయస్పీ తిప్పేస్వామి, ట్రాఫిక్ సీఐ అయ్యన్నగౌడ పాటిల్ తదితర పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే గణేష్ సమక్షంలో కాంగ్రెస్‌లో చేరిన కురుగోడు బీజేపీ నాయకులు



కంప్లీ ఎమ్మెల్యే జె.ఎన్.గణేష్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలోకి చేరిన కురుగోడు తాలూకా బీజేపీ కార్యకర్తలు

బళ్లారి, డిశంబర్22, ప్రభాతవార్త; కురుగోడు తాలూకా ఎమ్మిగనూరు గ్రామంలో ఆదివారంనాడు బీజేపీకి చెందిన పలువురు నాయకులు స్థానిక నాయకుడు వై.రాఘవేందర్‌రెడ్డి నివాసంలో కంప్లీ ఎమ్మెల్యే జె.ఎన్.గణేష్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంలో వై.రాఘవేందర్‌రెడ్డి మాట్లాడుతూ కంప్లీ క్షేత్రం ఎమ్మెల్యే జె.ఎన్.గణేష్ పనితీరు నిత్యం ప్రజల మధ్య తిరుగుతూ ప్రజా సమస్యలు తెలుసుకుని పరిష్కరిస్తూ క్షేత్రంలోని గ్రామాల అభివృద్ధికి మౌలిక సౌకర్యాల కల్పనకు అధిక ప్రాధాన్యమిస్తూ ప్రజాభిమానం పొందిన వ్యక్తిగా నిలిచారని, ఆయన కార్యవైఖరిని మెచ్చి తామంతా నేడు కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నట్లు ప్రకటించారు. కంప్లీ క్షేత్రంలోని ఎమ్మిగనూరు అతి పెద్ద గ్రామంగా ఉన్నదని, గ్రామానికి 30 పడకల ఆస్పత్రి అప్‌గ్రేడ్ చేయాలని, రెవెన్యూ కేంద్రంగా ఉన్న ఎమి మ్మగనూరులో స్థానికంగా ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయుల కొరత ఉన్నదని, దీనిని పరిష్కరించాలని కోరారు. గ్రామంలో రోడ్ల విస్తరణ జరగాలని, ఇతర మౌలిక సౌకర్యాలు కల్పించాలని ఎమ్మెల్యే గణేష్‌ను కోరారు. దీనికి స్పందించిన ఎమ్మెల్యే ఎమ్మిగనూరు గ్రామం సర్వతోముఖాభివృద్ధికి తాను శక్తివంచన లేకుండా శ్రమిస్తానని, మీ అందరి ఆశీర్వాదంతోనే రెండోసారి తాను ఎమ్మెల్యేగా గెలుపొందినట్లు, సమస్య ఏదైనా సరే తనదృష్టికి తీసుకురావాలని, వెంటనే పరిష్కరించే దిశలో కార్యం నిర్వహిస్తానని చెప్పారు. రాష్ట్రంలోని సిద్ధరామయ్య నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమ కార్యక్రమాలు చేపట్టిందని, సుస్థిర పాలన అందించడం ఒక్క కాంగ్రెస్‌కే సాధ్యమవుతుందని, మీరంతా అండగా ఉంటే క్షేత్రం అభివృద్ధికి తాను నిద్రహారాలు మాని మీతో కలిసి పని చేస్తానని చెప్పారు. ఈ సందర్భంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు కంప్లీ బసప్ప, గ్రామ పంచాయతీ అధ్యక్షురాలు శారదా జడెమూర్తి, ఉపాధ్యక్షుడు హెచ్.గాదిలింగప్ప, బెటగేరి సదాశివప్ప, ప్రతాప్‌రెడ్డి, షణ్ముఖ, ఎన్.సూగప్ప, శివరామరాజు, గ్రామ పంచాయతీ సభ్యులు కాసీంసాబ్, శివప్పగౌడ, హెచ్.రామంజిని, వెంకటేష్‌శెట్టి, కేశవ్‌రెడ్డి, ఎన్.కృష్ణమూర్తి తదితర కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## శ్రీ అయ్యప్పస్వామి దేవస్థానంలో కరసేవతో శుద్ధీకరణ



నగరంలోని శ్రీ అయ్యప్పస్వామి దేవస్థానంలో కరసేవ ద్వారా ఆలయం శుద్ధీకరణ చేస్తున్న అయ్యప్ప భక్తులు

బళ్లారి, డిశంబర్22, ప్రభాతవార్త; నగరంలోని రాఘవేంద్ర కాలనీలో గల ప్రసిద్ధ దేవాలయం శ్రీ శబరిమల అయ్యప్ప దేవస్థానం 42వ మహా మండలపూజ మహోత్స వం సందర్భంగా ఆదివారం ఉదయం 7 గంటల నుంచి శ్రీ అయ్యప్పస్వామి దేవస్థానం ధర్మకర్త జయప్రకాష్‌గుప్త నేతృత్వంలో దేవస్థానం ట్రస్ట్ సభ్యులు, అయ్యప్పమాలధారణ చేసిన స్వాములు, భక్తులు కరసేవలో పాల్గొని దేవస్థానాన్ని శుద్ధీకరణ చేశారు. ప్రతి సంవత్స రం మాదిరిగా ఈసారి కూడా మహామండలి పూజ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి వేలాది సంఖ్యలో అయ్యప్ప భక్తులు, వారి కుటుంబ సభ్యులు, స్థానికులు పాల్గొంటారని, శ్రీ అయ్యప్పస్వామి దర్శనం కోసం వచ్చే భక్తాదులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఉండేలా అవసరమైన అన్ని ఏర్పాట్లు చేసినట్లు జయప్రకాష్‌గుప్తా తెలిపారు. ఈ సందర్భంలో ట్రస్టు సభ్యులైన హెచ్.మంజునాథ్, ఎ.మహేష్, శ్రీనివాస్, పురుషోత్తం, హరీష్‌రాజు, రామ్‌కిరణ్, చంద్రమౌలి, హులుగప్ప, వన్నూరుస్వామి, హరీష్, రాఘవేంద్ర, దుర్గేశ, ధనుష్‌సాయి, వెంకటసాయి, మహేష్ తదితర భక్తులు సేవలో పాల్గొన్నారు.

## బెళగావి కాంగ్రెస్ సభకు జిల్లా కాంగ్రెస్ నాయకుల ముందస్తు సభ



బెళగావిలో జరిగే బృహత్ కాంగ్రెస్ సమావేశం సమావేశం ఏర్పాటుకు సంబంధించి ముందస్తుగా జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో ప్రసంగిస్తున్న డీసీసీ అధ్యక్షుడు అల్లం ప్రశాంత్. చిత్రంలో ఎమ్మెల్యే నారా భరత్‌రెడ్డి, మేయర్ నందీష్ తదితర నాయకులు ఉన్నారు.

బళ్లారి, డిశంబర్22, ప్రభాతవార్త; బెళగావి విధానసభ సమావేశాల శతాబ్ది ఉత్స వం పురస్కరించి కేపీసీసీ ఆధ్వర్యంలో బెళగావి నగరంలో ఈనెల 26, 27 తేదీల్లో చేపట్టిన బృహత్ కాంగ్రెస్ సమావేశానికి సంబంధించి బళ్లారి జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో ముందస్తు సభ ఏర్పాటు చేశారు. సభలో బెళగావిలో జరిగే కాంగ్రెస్ బృహత్ సమావేశాన్ని జయప్రదం చేసేవిధంగా కార్యకర్తలందరికీ తగు సూచనలు చేసి సమావేశానికి హాజరయ్యేలా చూడాలని, ఇందుకోసం అవసరమైన బస్సుల వ్యవస్థ కూడా ఏర్పాటు చేసి జిల్లాలోని ఐదు తాలూకాల నుంచి తాలూకా స్థాయి కాంగ్రెస్ పార్టీ పదాధికారుల్ని పిలిచి సమావేశానికి భారీ సంఖ్యలో కార్యకర్తలు హాజరయ్యేలా చేయాలని సభలో పాల్గొన్న ఎమ్మెల్యే నారా భరత్‌రెడ్డి చెప్పారు. డీసీసీ అధ్యక్షులు అల్లం ప్రశాంత్ మాట్లాడుతూ బెళగావి సభను విజయవంతం చేసేందుకు పార్టీ నాయకులు ఎవరూ గైర్హాజరు కాకూడదని, ఆయా గ్రామ పంచాయతీలు, తాలూకా, పట్టణ, నగర ప్రాంతాలకు చెందిన పార్టీ పదాధికారులు నిరంతరం కార్యకర్తల్ని సమావేశపరిచి సభకు హాజరయ్యేలా చూడాలని చెప్పారు.

సభలో నగర మేయర్ ముల్లంగి నందీశ్, గ్రామీణాధ్యక్షుడు బి.వి.శివయోగి, లిడ్కర్ అధ్యక్షులు ముండ్రగి నాగరాజ్, కేపీసీసీ ప్రధాన కార్యదర్శి హుమయూన్‌ఖాన్, జిల్లా కాంగ్రెస్ కార్యాధ్యక్షుడు విష్ణు బోయపాటి, జిల్లా కాంగ్రెస్ సీనియర్ నాయకులు, పదాధికారులు, బ్లాక్ అధ్యక్షులు, మహానగరపాలికె సభ్యులు, వివిధ విభాగాల అధ్యక్షులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కేంద్ర మంత్రి అమిత్‌షాను తొలగించాలంటూ డీఎస్ఎస్ ప్రతిఘటన



జిల్లాధికారి కార్యాలయం వద్ద ప్రతిఘటన చేస్తున్న దళిత సంఘాల కార్యకర్తలు

బళ్లారి, డిశంబర్22, ప్రభాతవార్త; పార్లమెంట్ శీతాకాలపు సమావేశాల్లో భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డా.బాబాసాహెబ్ అంబేడ్కర్ పట్ల కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా అత్యంత హేళనగా మాట్లాడి అగౌరపరిచారని, తక్షణమే ఆయనను కేంద్ర మంత్రి పదవి నుంచి తొలగించాలని డిమాండ్ చేస్తూ దళిత సంఘర్ష సమితి(డీఎస్ఎస్)కు చెందిన వందలాది మంది కార్యకర్తలు డి.సి.కార్యాలయం వద్ద ప్రతిఘటన చేపట్టారు. ఈ సందర్భంలో జిల్లాధికారి ద్వారా రాష్ట్రపతికి వినతి పత్రం అందజేశారు. పార్లమెంటులో అమిత్‌షా డా.బి.ఆర్.అంబేడ్కర్ పేరును ప్రస్తావిస్తూ ఇటీవల అంబేడ్కర్ అంబేడ్కర్ అంటూ జపం చేస్తున్నారని, ఇదొక ఫ్యాషన్ అయిపోయిందని, వీరంతా భగవంతుడి స్మరణ ఎందుకు చేయడంలేదని, అలా చేసి ఉంటే జన్మజన్మల స్వర్గప్రాప్తి వచ్చి ఉండేదని చెప్పారని, అమిత్‌షా తన నాలుకను అదుపులో పెట్టుకోలేక ఇలా అగౌరవంగా అంబేడ్కర్‌ను అవమానించారని, అంబేడ్కర్‌ను అవమానిస్తే భారత రాజ్యాంగాన్ని కూడా అవమానించినట్లేనని చెప్పారు. డా.బి.ఆర్.అంబేడ్కర్ ఒక్కరే మాకు ఏకైక ఊపిరి అని, అంబేడ్కర్ పేరు మాత్రమే కాదు, అదొక శక్తి అని, తరతరాలుగా శోషణకు గురైన దళిత, అట్టడుగువర్గాల సముదాయాలకు చెందిన ప్రజలకు ఊపిరిగా అంబేడ్కర్ నిలిచారని, కేంద్రమంత్రి అమిత్‌షా తన పదవి నుంచి తప్పుకోకపోతే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని వారు హెచ్చరించారు. కార్యకర్తలను ఉద్దేశించి డీఎస్ఎస్ రాష్ట్ర సంఘటిత సంచాలకుడు ముండ్రగి నాగరాజ్, జిల్లా సంచాలకుడు జి.గోవర్ధన్ తదితరులు ప్రసంగించారు. ఈ సందర్భంలో ఎస్.విఘ్నేష్, కె.ఎ.నాగరాజ్, ఫోటో రాజా, కె.మురళిమోహన్, హెచ్.వీరభద్రప్ప, హెచ్.జడెప్ప, జిల్లా సమితి సభ్యులు హెచ్.వెంకటేష్, దళిత విద్యార్థి సమాఖ్య జిల్లా సంచాలకుడు అరుణ్‌కుమార్, సోమప్పహెగడే, హులుగప్ప, గంగాధర్, గురుదేవ్, కంప్లీ తాలూకా లక్ష్మిపతి తదితర వందలాది మంది కార్యకర్తలు పాల్గొన్నారు.

## గనుల పీడిత ప్రాంతాల్లో తాలూకాకు ఒక వృక్ష ఉద్యానవనం

### - రాష్ట్ర అటవీశాఖ మంత్రి ఈశ్వర్ ఖండ్రే



జిల్లా అటవీశాఖ కార్యాలయంలో రాష్ట్ర అటవీశాఖ మంత్రి ఈశ్వర్ ఖండ్రే ప్రగతి పరిశీలన చేస్తున్నప్పటి దృశ్యం

బళ్లారి, డిశంబర్22, ప్రభాతవార్త; జిల్లాలో గనుల పీడిత ప్రాంతాల్లో పరిసరాలపై పడుతున్న దుష్పరిణామం తగ్గించే దిశలో ప్రతి తాలూకాకు ఒక వృక్ష ఉద్యానవనాన్ని నిర్మించేందుకు కార్యాచరణ రూపొందించాలని రాష్ట్ర అడవులు, జీవశాస్త్రం, పరిసరశాఖ మంత్రి ఈశ్వర్ ఖండ్రే ఆదేశించారు. బళ్లారి అటవీశాఖ కార్యాలయంలో ప్రగతి పరిశీలన సభ జరిపిన ఆయన కేఎంఈఆర్‌సీ నిధులు వినియోగించుకుని, వన్యప్రాణులపై జరుగుతున్న పరిసర హానీ తగ్గించేందుకు క్రియాశీలక యోజనను రూపొందించాలని అధికారులకు మార్గదర్శకం చేశారు. గనుల ప్రాంతాల్లో వన్యప్రాణుల సంరక్షణ యోజనను సమర్థవంతంగా అమలు జరపాలని, వేసవిలో వన్యప్రాణులకు నీటికొరత రాకుండా అటవీ ప్రాంతాల్లోనే నీటిగుంటలను తవ్వి నీరు నింపాలని, తరచూ నీటి గుంటల నిర్వహణ చేయాలని, వన్యప్రాణులు జనావాసాల్లోకి రాకుండా నియంత్రించాలని సూచించారు. బళ్లారి ఫారెస్ట్ రేంజ్ పరిధిలో సి.కేటగిరికి చెందిన మైనింగ్ గనులు ఎన్ని ఉన్నాయి, మైనింగ్ కంపెనీలకు అడవుల పెంపకం ఏమాత్రం జరుగుతున్నదని, పరిశీలన చేసి నివేదిక అందజేయాలని అటవీశాఖ అధికారులకు మంత్రి ఆదేశించారు. మైనింగ్ తవ్వకాల భూమిలో సదరు మైనింగ్ కంపెనీలు ఎంతమేరకు అడవులు పెంచడం జరిగింది తనకు నివేదిక అందజేయాలని చెప్పారు. సండూరు తాలూకా అటవీ ప్రాంతంలో శ్రీ గంధం, టేకు తదితర విలువైన వృక్షాలను గుర్తించి జియో ట్యాగ్‌లు అమర్చాలని, వాటిని నిరంతరం నిఘా ఉంచాలన్నారు. ఇంతవరకు ఈ కార్యాచరణ చేపట్టకపోవడం పట్ల మంత్రి అధికారుల పనితీరుపై తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. బళ్లారి, దావణగెరె, కొప్పల, విజయనగర, చిత్రదుర్గ అటవీ డివిజన్‌లలో అధికంగా చెట్లు నాటి పెంచాలని, రైతుల డిమాండ్‌కు అనుగుణంగా చెట్లను వితరణ చేసి, నర్స రీల్లో వాటిని పెంచేలా సూచనలు చేయాలని చెప్పారు. అలాగే అటవీభూముల ఆక్రమణకు సంబంధించి నిరంతరం నిఘా వేసి తిరిగి భూముల్ని స్వాధీనం చేసుకునే చర్యలు తీసుకోవాలని చెప్పారు. ఈ సందర్భంలో చీఫ్ ఫారెస్ట్ రేంజర్ చంద్రశేఖర్‌నాయక్, బళ్లారి రేంజ్ డిప్యూటీ ఫారెస్ట్ ఆఫీసర్ సందీప్ హెచ్.సూర్యవంశీ, సామాజిక అటవీశాఖ విభాగం అధికారి మార్కండేయ, బళ్లారి, విజయనగర జిల్లాల అటవీశాఖ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## విశాల ఫెర్రర్‌కు సౌత్ ఇండియన్ ఉమెన్ అచీవ్‌మెంట్ అవార్డు

అనంతపురం క్లక్ టవర్ డిసెంబర్ 22, ప్రభాతవార్త : ఆదివారం బెంగుళూరు కే ఏ సి ప్రభాత్ ఆడిటోరియంలో జరిగిన మహిళా సాధికారత ఆర్డిటి డైరెక్టర్ వీశా ఫెర్రర్‌కు సౌత్ ఇండియన్ ఉమెన్ అచీవ్‌మెంట్ అవార్డ్ అందుకుంది. మహిళా సాధికారతలో తన ప్రతిభ కనబరిచినందుకు గాను వీశా ఫెర్రర్‌కు అవార్డు లభించింది. ఎస్ఐడబ్ల్యూఏఏ సీఈవో రాధ చేతుల మీదుగా వీశాల ఫెర్రర్‌కు అవార్డును అందించగా, ఈ కార్యక్రమంలో ఏపీ ట్రాన్స్‌కో విజిలెన్స్ ఇన్‌స్పెక్టర్ విశ్వనాథ్ చౌదరి, రవికాంత్ క్యాటర్స్ రమణ తదితరులు పాల్గొన్నారు.

A.P.EDUCATION & WELFARE INFRASTRUCTURE DEVELOPMENT CORPORATION

"e-procurement Tender Notice"

Tenders are invited from contractors for various repairs & maintenance to SW Hostels (26 No's) in Sri Sathya Sai District Works costing from to Rs.3.00 Lakhs to 40.00 Lakhs
Start date: 24.12.2024 at 04.00 P.M.
Last date :31.12.2024 up to 04:00 P.M.
**NOTE:** Details can be viewed at https://tender.eprocurement.gov.in or contact in person at the office of the E.E, APEWIDC, Ananthapuramu Districts.
**Cell:(8008102822).**

Sd/- EXECUTIVE ENGINEER, APEWIDC,SRI SATHYA SAI

# భర్తను హతమార్చింది కట్టుకున్న భార్య రక్తం పంచుకున్న తమ్ముడే..

## గత జనవరి 31న జరిగిన మట్టి పెద్దరాజులును హతమార్చిన కేసును చేధించిన పోలీసులు - పోర్ట్‌మార్టంతో తెలిసిన నిజాలు,పట్టబడ నిందుతులు - విలేఖరుల సమావేశంలో కేసు వివరాలను వెల్లడించిన సిఐ హేమంత్‌కుమార్

ఆత్మకూరు, డిసెంబర్ 22 ప్రభాతవార్త
వందేళ్ళు కలిసి జీవనం సాగిస్తామని వేదమంత్రాల సాక్షిగా పెద్దల సమక్షంలో వివాహం చేసుకున్న భర్తను కట్టుకున్న భార్య రక్తం పంచుకున్న తమ్ముడే హతమార్చినట్లు పోలీసుల విచారణలో బహిర్గతమైంది. ఈ ఏడాది జనవరి 31న గొరిదిండ్ల గ్రామం సమీపంలోని హంద్రీ-నీవా కెనాల్ ప్రక్కనున్న పొలాల్లో మట్టి పెద్దరాజులును హతమార్చన కేసును ఎట్టకేలకు చేధించిన పోలీసులు మృతుని భార్య, తమ్ముడిని అరెస్టు చేశారు. ఈమేరకు స్థానిక పోలీస్‌స్టేషన్ నందు ఆదివారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఇటుకలపల్లి సర్కిల్ ఇన్‌స్పెక్టర్ హేమంత్‌కుమార్ కేసుకు సంబంధించిన వివరాలను వెల్లడించారు.

మండల పరిధిలోని ముట్టాల గ్రామానికి చెందిన మట్టి నారాయణస్వామి మట్టి అక్కమ్మ దంపతులకు నలుగురు కుమారులు, ఒక కుమార్తె సంతానం అని పెద్ద కుమారుడు మట్టి పెద్దరా జులుకు 18 ఏళ్ళ క్రితం మదిగుబ్బ గ్రామానికి చెందిన శివమ్మతో వివాహ మైందని వీరిరువురికి ఇద్దరు కుమారులు ఒక కుమార్తె సంతానం ఉన్నారని తెలిపారు. మృతుడు మట్టి పెద్దరాజులు 20 ఏళ్ళ క్రితం గొరిదిండ్ల గ్రామ సమీపంలోని హంద్రీనీవా కాలువ వద్ద ఉన్నటువంటి వారి పొలంలో గుడిసెను ఏర్పాటు చేసుకుని పిల్లలతో నివాసం ఉండేవారన్నారు. ఏడేళ్ళ నుండి మట్టి పెద్దరాజులు ఎద్దులు దూలం పందెములలో పోటీపడే ఎద్దులకు దూలం లాగు శిక్షణ ఇస్తుండేవాడని ఈ క్రమంలో ఎద్దులకు దూలం లాగు శిక్షణ ఇస్తూన్న సమయంలో కిందపడి శరీరంపై చిన్న చిన్న గాయాల య్యాయన్నారు. జనవరి 30న రాత్రి అతని పొలంలో సాగు చేసిన వేరుశనగ పంటకు నీరు పెట్టడానికెళ్ళి తరువాత గుడిసె వద్దకు పోయి తల భారంగా ఉందని చెప్పి మరుసటిరోజు ఎంతసేపటికీ లేవకపోవటంతో పిల్లలతో కలిసి లేపటానికి ప్రయత్నించామని తదనంతరం అనుమానంతో మృతుని ఊపిరి పరిశీలించగా చనిపోయాడని నిర్ధారించుకుని విషయాన్ని అత్త, మరిదికి తెలియజేసిన మృతుని భార్య శివమ్మ ఆ రాత్రి నా భర్తకు ఏమయ్యిందే తెలియదని విచారణ జరిపి మరణానికి అసలు తెలుసుకోవాలని ఆత్మకూరు పోలీస్‌స్టేషన్ నందు ఫిర్యాదు చేసిందన్నారు. మృతుని భార్య శివమ్మ కొన్ని నెలల తరువాత తన అత్త, మరదండ్లుతో గొడవపడి గొరిదిండ్ల పొలాల్లోని గుడిసెను వదిలిపెట్టి పుట్టినిళ్ళు అయిన మదిగుబ్బకు వెళ్ళిపోయి అక్కడ కూలి పనులు చేసుకుంటూ జీవనం చేస్తుండగా మృతుని తమ్ముడు అనీల్ కూడా ఆమె వద్దచేరి వారిరువురూ అక్రమ సంబందాన్ని కొనసాగుస్తుండే వారని, ఈ మధ్యకాలంలో వైద్యులు ఇచ్చిన రిపోర్టులో మృతుడిది సహజ మరణం కాదని, హత్యని తెలియడంతో,పోలీసులు పోస్టుమార్టం రిపోర్టు మేరుకు మట్టి పెద్దరాజులును ఎవరో హత్య చేశారనే కోణంలో విచారణ చేస్తు ండగా మృతుని భార్య శివమ్మ ఆమె మరిది అనీల్‌కు ఉన్న అక్రమ సంబంధం విషయం తెలుసుకుని వారిపై విచారిస్తుండగా ఎప్పుడైనా ముద్దాయిలను పట్టుకుని నిజాలను బయట పెడుతారని భయంతో మృతుని భార్య,మరిది అనీల్ వారికి తెలిసిన వారితో గ్రామ వీఆర్‌ఓ ద్వార పోలీసుల వద్దకెళ్ళి లొంగిపోతే మంచిదని తలచి శనివారం వేకువజామున అనీల్ తన ద్విచక్ర వాహనంపై మదిగుబ్బ గ్రామానికి వచ్చి వదిన శివమ్మకు తెలియజేసి ఆమెను ముట్టాల గ్రామానికి తీసుకొచ్చి వీఆర్‌ఓ మహమ్మద్‌రఫీ వద్ద జరిగిన వాస్తవాలను వెల్లడిస్తూ పోలీసుల వద్ద హాజరుపరుచాలని కోరటం జరిగిందన్నారు. జిల్లా ఎస్పీ జగదీష్ ఆదేశానుసారం అనంతపురం రూరల్ ఎస్‌డిపిఓ వెంకటేషులు పర్యవేక్షణలో ముట్టాల వీఆర్‌ఓ మహమ్మద్‌రఫీ ముద్దాయిలను అప్పగించగా పెద్దల సమక్షంలో విచారించగా వారు చేసిన నేరంను అంగీకరించటంతో అరెస్టు చేసి కోర్టుకు హాజరు పరచి తదనంతరం జిల్లా జైలుకు పంపించడమైందని సిఐ హేమంత్‌కుమార్ వెల్లడించారు. ఈ విలేఖరుల సమావేశంలో ఎస్ఐ లక్ష్మినారాయణ, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## ఉప్పరపల్లిలో ఘనంగా వైఎస్ జగన్ జన్మదిన వేడుకలు..జగనన్న నూరేళ్ళు సంతోషంగా జీవించాలి

### గ్రామ సర్పంచ్ సావిత్రీ శ్రీనివాసులు, వైసిపి నాయకులు.


ఉప్పరపల్లిలో కేక్ కట్ చేస్తున్న దృశ్యం.

అనంతపురం రూరల్,డిసెంబర్21ప్రభాతవార్త:
అనంత రూరల్ మండలం ఉప్పరపల్లి గ్రామ సర్పంచ్ సావి త్రీ శ్రీనివా సులు ఆధ్వర్యంలో శనివారం గ్రామంలోని వైసిపి నాయకులు, కార్యకర్తలు రాష్ట్ర మాజీ సిఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించి కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, వైకాపా అధినేత వైఎస్ జగన్ జన్మదిన వేడుకలను గ్రామంలోని నాయకులతో కలసి ఘనంగా నిర్వహించడం చాలా సంతోషంగా ఉందన్నారు. జగనన్న నూరేళ్ల ఆరోగ్యం గాను,కుటుంబ సభ్యులతో సంతోషమంగా జీవించాలని ఆ దేవుని కోరుకోవ దం జరుగుతుందన్నారు. రాష్ట్రంలో గత ఐదు సంవత్సరాలు వైస్ జగన్ పాలనంత రాష్ట్ర ప్రజలం దరు సుఖ సంతోషాలతో జీవిం చడం జరి గిందన్నారు. ముఖ్యమంత్రిగా జగన్ ప్రజల కోసం అనేక సంక్షేమ పథ కాలు అమలు చేసిన ఘనత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కిందన్నారు. అనంతరం అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ బండి రమాదేవి భాస్క ర్,వైసిపి నాయకులు, కార్యకర్తలు ,మహిళాలు తదితరులు పాల్గొన్నారు.

## కోనంకి కుటుంబ సభ్యులు ఆత్మీయ కలయిక


కోనంకి కుటుంబ సభ్యులు ఆత్మీయ కలయికలో కలసిన దృశ్యం.

అనంతపురం రూరల్, డిసెంబర్22ప్రభాతవార్త:
కోనంకి కుటుంబల అభివృద్ధికి కృషి చేస్తామని నూతన అధ్యక్షులు కె.సత్యనారాయ ణ,ప్రధాన కార్యదర్శి సురేష్ పేర్కొన్నారు. ఆదివరం అనంత రూల్ మండలం రాజీవ్‌కాలనీ పంచాయితీలో గల పార్క్‌లో కోనంకి కుటుంబ సభ్యుల 4వ ఆత్మీయ కలయిక సమావేశం ఏర్పాటు చేసి ఈ సమావేశంలో నూతన అధ్యక్షునిగా అనంత పురానికి చెందిన కె.సత్యనారాయణను,ఆదే విధంగా ప్రధాన కార్యదర్శిగా రాజంపేటకు చెందిన సురేష్‌ని,కమిటీ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలోని కోనంకి కుటుంబాలకు నిత్యం అందుబాటులో ఉంటు వారి సమ స్యలను పరిష్కరిస్తూ కోనంకి కుటుంబాల అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. ఆదే విధంగా ఒక ట్రస్టను ఏర్పాటు చేసి అందులో కొంత డబ్బును ఉంచి కోనంకి కుటుంబాలోని పేద,చదువు ఆర్థికంగా వెనుకబడిన వారికి తోడుపాటు అందించడం జరుగుతుంద న్నారు. ఈ ఆత్మీయ కలయికలో కె.చంద్రశేఖర్, వెంకటరమణ,వెంకట నాయుడు,కృష్ణ, బాలతో పాటు పెద్ద సంఖ్యలో కోనంకి కుటుంబాలు పాల్గొన్నారు.

## ఘనంగా ధనుర్మాస పూజలు


.భగవద్గీత, స్తోత్రపారాయణాలు గావిస్తున్న దృశ్యం

పామిడి,
డిసెంబర్ 22 ప్రభాతవార్త
పట్టణంలోని శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి దేవాలయం నందు ఆదివారం ధనర్మాస పూజలను ఘనంగా నిర్వహించారు. ప్రాతకాల అభిషేకాలు, అండల్ అలంకరణతో అమ్మవారు దర్శనమిచ్చారు. గోదాదేవి, శ్రీకృ ష్ణుని విగ్రహాలకు విశ్వరూప సందర్శన చిత్రపటానికి దేవతలను పుష్పాలం కరణతో తిరుప్పావై పాటించారు. భగవద్గీత, స్తోత్రపారాణాలు గావించి తీర్థప్రసాదాలను అందజేశారు.

## శ్రీఅశ్వత్థనారాయణస్వామికి పంచామృతాభిషేకాలు



పెద్దపప్పూరు,
డిసెంబర్ 22 ప్రభాతవార్త
మండలంలోని చిన్నపప్పూరు సమీపంలోని పెన్నానది తీరాన వెలసిన శ్రీఅశ్వత్థనారాయణ స్వామి, శ్రీచక్రభీమలిం గేశ్వర స్వామి ఆలయంలో ఆది వారం ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. ఉదయం శ్రీఅశ్వత్థనారాయణ స్వామికి అర్చకులు పంచామృతా భిషేకాలు నిర్వహించి వివిధ రకాల పుష్పాల తో ప్రత్యేకంగా అలంకరిం చారు. అదేవిధంగా శ్రీచక్రభీమలింగేశ్వరస్వామికి అర్చకులు పంచామృతా భిషేకాలు నిర్వహించి స్వామివారిని పుష్పాలతో ప్రత్యేకంగా అలంకరించి మహామంగళహారతి నిర్వహించారు. భక్తులు పెద్దఎత్తున తరలివచ్చి స్వామి వారిని దర్శించుకున్నారు. అనంతరం హాజరైన భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు.

## కళ్యాణమండపం నిర్మాణానికి జె.సి భూమిపూజ


భూమిపూజలో పాల్గొన్న జె.సి ప్రభాకర్‌రెడ్డి దంపతులు

తాడిపత్రిటౌన్,
డిసెంబర్ 22 ప్రభాతవార్త
పట్టణంలోని సంజీవనగర్ జీరోరోడ్డులో వెలసిన శ్రీవేదమాతగా యత్రిదేవి ఆలయం వద్ద కళ్యాణమం దపం నిర్మాణానికి శనివారం మున్సిపల్‌చైర్మన్ జె.సి ప్రభాకర్‌రెడ్డి, ఆయన సతీమణి జె.సి ఉమారెడ్డిలు భూమి పూజ చేశారు. దాదాపు 5 కోట్ల రూపాయల వ్యయంతో కళ్యాణ మండపాన్ని నిర్మించనున్నారు. ముందుగా వారు శ్రీగాయత్రిమాతను దర్శిం చుకుని ప్రత్యేక పూజలు గావించారు. ఈ సందర్భంగా అర్చకులు వారికి అమ్మవారి ప్రసాదాలు అందచేసి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో పట్టణానికి చెందిన పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

## అనుమానాస్పద స్థితిలో వ్యక్తి మృతి


మృతిచెందిన విజయ్

బుక్కరాయసముద్రం,
డిశంర్ 22 ప్రభాతవార్త
బుక్కరాయసముద్రం మండల కేంద్రంలోని మండల తహాశీల్దార్ కార్యాలయం ప్రక్కనున్న మరువ వంకలో ఆదివారం అంకే విజయ్(32) అనే వ్యక్తి మృతదేహం లభ్యమైయింది. స్థానికులు పోలీసులు అందించిన వివరాలు ఇలా ఉన్నాయి.మృతుడు బుక్కరాయసముద్రం గ్రామానికి చెందిన అంకే నాగప్ప కుమారుడు విజయ్‌గా గుర్తించారు. మరువ వంకలో పడిఉన్న మృత దేహాన్ని స్థానికులు గుర్తించి పోలీసులకు సమాచారం అందించారు. పోలీ సులు సంఘట స్థలానికి చేరుకొని నీళ్లల్లో ఉన్న మృతదేహాన్ని బయటకు తీసి వివరాలు సేకరిస్తున్నారు.ఇతనికి భార్య అంకే లింగమ్మ వీరికి ఇద్దరు కుమా రులు ఒక కూతురు నాగచైతన్య,రెండవ కుమారుడుఅఖిల్‌కుమార్ ,కూతురు నాగసుధా ఉన్నారు. మృతుడు మద్యనికి బానిస కావడంతో మద్యం మత్తులో ప్రమాదశాత్తువతో నీళ్ళల్లో పడినాడ,లేక ఎవరైయిన చంపి నీళ్ళల్లో పడేసినారా అనే కోణంలో పోలీసులు దర్యాప్తుచేస్తున్నారు.మృతదేహాన్ని అనంతపురం జనరల్ ఆసుపత్రికి తరలించి కేసునమోదు చేసుకొని దర్యాప్తుచేస్తున్నారు.

## నారా లోకేష్‌పై చర్యలు తీసుకుని కేసు నమోదు చేయాలి


పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేస్తున వైసిపి నాయకులు.

అనంతపురం రూరల్,
డిసెంబర్22ప్రభాతవార్త:
ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి,వైఎస్సా ఆర్‌సిపి అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వ్యక్తిగత ప్రతిష్టను దిగజార్చేలా ఆయనపై ఐటిడిపి ద్వారా సోషల మీడియాలో పోస్టులు పెట్టిస్తున్న మంత్రి నారా లోకేష్,అదే విధంగా ఐటిడిపి సోషల్ మీడియా సభ్యులపైకేసు నమోదు చేయాలని వైసిపి నాయకులు ఎల్‌యం మోహన్‌రెడ్డి, నీరుగంటీ నారాయ ణరెడ్డి,సర్పంచ్ సత్యనారాయణ రెడ్డి, పాల వెంకటపురం సర్పంచ్ నరసింహులు,ఎస్సీ సెల్ సాకే రామాంజి,టైలర్ శీను,దొడగట్టసూరి, కంబాలపల్లి హరినాథ్‌రెడ్డి, ఎర్రగుంట రాజారెడ్డి,మదన్,దేవపుత్రలు కళ్యాణ్‌దుర్గం రూరల్ పోలీసు స్టేషల్‌లో ఆదివారం ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి,వైఎస్సా ఆర్‌సిపి అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితో పాటు మాజీ మంత్రులు ఆర్కే రోజా,విడదల రజినిపై అసభ్యకరంగా పోస్టులు పెడుతూ కించపరుస్తూన్నారు.వారు పెట్టే పోస్టులు చూసిన సాధారణ యువత మానసిక స్థితిపై ప్రతికూల ప్రభావం చూపుతుం దని ఆదే విధంగా వైసిపి నాయకులు,కార్యకర్తలు ఆవేశానికి గురికావడం జరుగుతుందన్నారు.వైసిపి మహిళా నాయకురాళ్ల మాన మర్యాదలకు తీవ్ర భంగం కలిగిందన్నారు. వారు పెట్టే అసభ్యకరమైన పోస్టు వలన రెండు వర్గాలైన వైఎస్సా ఆర్‌సిపి,మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు,కార్యకర్తల మధ్యన విద్వేషాలు,కక్షలు పెరిగి ఇరు పార్టీల వారు గొడవలు పెట్టుకుని ప్రజాల శాంతికి భంగం కలిగించాలనే వారి ఉద్దేశంగా ఉన్నాయన్నారు. అదే విధంగా ఆ పోస్టులు మతపరమైన విద్వేషాలను కూడా రెచ్చగొడుతూ సమాజంలో అశాంతి రేపేందుకు కుట్ర చేసే రీతిలో వ్యవహరిస్తున్న ఐటిడిపి సభ్యులతో పాటు వీరికి నాయకత్వం వహిస్తున్న మంత్రి నారా లోకేష్‌పై కేసు నమోదు చేసి చర్యలు తీసుకోవాలన్నారు.

## నూతన క్యాలెండర్ ఆవిష్కరణ


క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న దృశ్యం

పెద్దవడుగూరు.
డిసెంబర్ 22 ప్రభాతవార్త
మండల కేంద్రంలోని ఐఎన్ఇసి చర్చిలో 2025 సంవత్సరానికి సంబంధించిన నూతన క్యాలెండర్‌ను ఆదివారం చర్చి ఫాస్టర్ జాన్ డేవిడ్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సంఘం సభ్యులు ఆనంద, శోభారాణి, ఎస్తేర్‌రాణి, సుజాత, తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదంలో మృతి చెందిన మిత్రుని కుటుంబానికి ఆర్థికసాయం


క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న దృశ్యం

తాడిపత్రిటౌన్,
డిసెంబర్ 22 ప్రభాతవార్త
ప్రమాదంలో మృతి చెందిన మిత్రుని కుటుంబానికి తోటి మిత్రులు ఆర్థికసాయం అంద చేసి ఆదర ంగా నిలిచిన ఘటన తాడి పత్రిలో చోటుచేసు కుంది. తాడిపత్రి పట్టణానికి చెందిన రాఘవేంద్ర ప్రైవే టు స్కూల్‌లో పనిచేస్తూ తన భార్యాపిల్లలను పోషించేవారు. ఇతనికి ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడు వున్నారు. అనుకోకుండా జరిగిన రోడ్డు ప్రమాదంలో రాఘు వేంద్ర మృతి చెందాడు. దీంతో తాడిపత్రి డిగ్రీ కళాశాలకు చెందిన 2008 బ్యాచ్ మిత్రబృందం స్పందించి తమ గురువు కె.గురుమోహన్, వాణిజ్యశాస్త్ర అధ్యాపకులు ఆధ్వర్యంలో సహృదయంతో ప్రమాదంలో మృతి చెందిన మిత్రుడు రాఘవేంద్ర భార్యకు 82 వేల రూపాయలను అందచేసి అండగా నిలిచారు. ఈ కార్యక్రమంలో కామర్స్ అధ్యాపకులు గురుమోహన్, మిత్రులు వెంకటేశ్వర్‌రెడ్డి, శ్రీనివాసులు, సురేష్, శంకర్, గురుప్రసాద్, శ్రీనాథ్‌గౌడ్, కోమలి శ్రీను, బాలగంగాధర్, శ్రీకాంత్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు. ఆర్థిక సాయం అందచేసిన మిత్ర బృందానికి రాఘవేంద్ర కుటుంబసభ్యులు ధన్యవాదాలు తెలిపారు.

## పేదలకు వరం ముఖ్యమంత్రి సహాయ నిధి

### ఎమ్మెల్యే బండారు శ్రావణ శ్రీ

శింగనమల డిసెంబర్ 21( ప్రభా తవార్త అనుకోకుండా జరిగే ప్రమాదాలలో గాయపడి మెరుగైన చికిత్స కొరకు డబ్బులు అప్పుచేసి ఇబ్బం దులు పడుతున్న పేదలకు వరంలా ముఖ్యమంత్రి సహాయనిధి పనిచేస్తో ందని ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ అన్నారు. శనివారం జిల్లా కేంద్రం లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం లో నియోజకవర్గ వ్యాప్తంగా రూ 4.78.646 ల చెక్కులను లబ్ధిదారులకు అందించారు ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## సిపిఐ శత జయంతి ఉత్సవాలను విజయవంతం చేయండి

### సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి పాల్యం నారాయణ స్వామి


మాట్లాడుతున్నసిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి పాల్యం నారాయణస్వామి

.శింగనమల డిసెంబర్ 22 (ప్రభాతవార్త) ఈనెల 26వ తేదీన జరగనున్న సిపిఐ శత జయంతి ఉత్సవాలను విజయవంతం చేయాల ని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి పాల్యం నారాయణస్వామి పిలుపు నిచ్చారు. ఆదివారం మండల కేంద్రంలోని సిపిఐ పార్టీ కార్యాలయంలో సిపిఐ మండల కార్యదర్శి డి చిన్నప్ప యాదవ్ అధ్యక్షతన నియోజకవర్గ సిపిఐ పార్టీ ముఖ్య నేతల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి పాల్యం నారాయణస్వామి. నియోజకవర్గ కార్యదర్శి టి నారాయణస్వామి హాజరయ్యారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సిపిఐ పార్టీ నిరంతరం పేద ప్రజల సమస్యల పరిష్కారం కొరకు పోరాడు తుందని పార్టీలోని సంఘాలు. వారి సమస్యల సాధన కోసం నిరంతరం ఉద్యమిస్తున్నాయని అన్నారు. రానున్న ఎన్నికల్లో పోటీ చేసేం దుకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పుట్లూరు మండల కార్య దర్శి డి పెద్దయ్య. గార్లదిన్నె వన్నూరుస్వామి. ఏపీ రైతు సంఘం నియోజ కవర్గ కార్యదర్శి మధు యాదవ్. బయన్న, నేసే మధు. హరి ప్రసాద్. శ్రీనివాసులు. ఓబులపతి. రామకృష్ణ. లలితమ్మ. చేపల రామంజి. నాంచప్ప. వెంకట రాముడు. తిరుపతయ్య. వెంకటలక్ష్మి. తదితరులు పాల్గొన్నా రు.

## రబీ పంటల బీమాగడువు ఈ నెల ఆఖరి వరకు పొడిగింపు

### మండల వ్యవసాయ అధికారి ఎన్ అన్వేష్ కుమార్


ఎన్ అన్వేష్ కుమార్.

శింగనమల డిసెంబర్ 22 (ప్రభాతవార్త) రబీ పంటల బీమా ఈ నెలాఖరు వరకు పొడిగించినట్లు మండల వ్యవసాయ అధికారి ఎన్ అన్వేష్ కుమార్ తెలిపారు. ఆదివారం ఆయన పత్రికా ప్రకటన విడుదల చేస్తూ వరి. పప్పు శనగ,మొక్కజొన్న, జొన్న,వేరుశనగ పంటల భీమా ఈ నెలాఖరు 31 122024 వరకు యథావిధిగా కలదు అన్నారు. పప్పు శనగ సాగు చేసిన రైతులు ఎకరాకు 450 రూపాయలు చెప్పున ఫ్యూచర్ జనరలి ఇండియన్ ఇన్సూరెన్స్ కంపెనీ లిమిటెడ్ పేరుతో ఇన్సూరెన్స్ చేయించుకోవాలన్నారు. లోన్ తీసుకున్న రైతులు. బ్యాంక్‌లలో లోన్ లేని నాన్ లోన్ రైతులు సి స్ సి ద్వారా దరఖాస్తు చేసుకోవాలి. జొన్న కి రూ.316, మొక్కజొన్న కి రూ.525, వేరుశనగ కి రూ.480 ప్రీమియం ఇన్సూరెన్స్ కంపెనీకి ఈ నెల 31122024 తేదీ లోగా చెల్లించాలి. అదే విధంగా ఎకరాకి వరికి రూ.630, చెల్లించాలన్నారు పప్పు శనగ కి ఎకరాకు రూ.30000, వరి కి రూ.42 000, జొన్న కి రూ.21000, మొక్కజొన్న కి రూ.35000, వేరుశనగ కి రూ.32000 భీమా కలదు అని తెలిపారు. పంట సాగు ధ్రువ పత్రాన్ని ఆర్ యస్ కే వ్యవసాయ సిబ్బంది చే పొందాలని మిగిలిన వివరాల కొరకు రైతు సేవ కేంద్ర సిబ్బంది ని సంప్రదించాలన్నారు.

## పలు శుభకార్యక్రమాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ


నూతన వధూవరులను ఆశీర్వదిస్తున్న దృశ్యం.

శింగనమల డిసెంబర్ 22 (ప్రభాతవార్త) ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ ఆది వారం పలు శుభ కార్యక్రమాలలో పాల్గొన్నారు. తెలుగుదేశం పార్టీ నాయ కులు గుంటుపల్లి సురేంద్రబాబు నూ తన గృహప్రవేశ కార్యక్రమానికి. అలాగే తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి నెట్టెం వెంకటేశు లు కుమారుడు నెట్టెం శివ కుమార్ నూతనంగా నిర్మించిన ధన్వంతరి ఆసుపత్రి ప్రారంభోత్స వకార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం కే సి రామన్న ఆసుపత్రి ని రా ష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవితమ్మ ,అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుబాటి వెంకట ప్రసాద్ ,మడకశిర ఎమ్మెల్యే యంయస్ రాజు ,మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి,తో కలిసి శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ సందర్శించారు.

## వివాహ వేడుకకు హాజరైన యలమంచిలి బాబు రాజేంద్రప్రసాద్

శింగనమల డిసెంబర్ 22 (ప్రభాతవార్త) జాతీయ పంచాయతీరాజ్ చాంబర్ అధ్యక్షులు యలమంచిలి బాబు రాజేంద్రప్రసాద్ ఆదివారం జిల్లా కేంద్రంలోని బల్ల ఫంక్షన్ హాల్ నందు ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ ఛాంబర్ సభ్యుడు మీనాక్షి నాయుడు మేనకోడల వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఆయనతోపాటు ఈ వివాహ వేడుకకు ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ ఛాంబర్ సభ్యులు బిర్రు ప్రతాపరెడ్డి, సింగం శెట్టి సుబ్బరామయ్య,మునిరెడ్డి , పంచాయతీరాజ్ చాంబర్ సభ్యులు దేగల కృష్ణమూర్తి, ఇస్మాయిల్ అజాద్, ప్రతాప్ నాయుడు, శివాజీ, శివశంకర్ రెడ్డి సర్పంచ్ పుట్టపర్తి, ధనుంజయ, పరిటాల వెంకటసుబ్బయ్య ఆర్యవైశ్య కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజల్లోకి తీసుకువెళ్లండి


అనంత ను సత్కరిస్తున్న అనుబంధ సంఘాల అధ్యక్షులు.

అనంతపురం సిటీ, డిసెంబర్ 22 ప్రభాతవార్త
అనుబంధ సంఘాల అధ్యక్షు లకు అనంత సూచన కూటమి ప్రభుత్వ ప్రజా వ్య తిరేక విధానా లను ప్రజల్లోకి తీసుకెళ్లాలని వైసీపీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకట రామిరెడ్డి అనుబంధ సంఘాల జిల్లా అధ్యక్షులకు సూచించారు. నూతనంగా అనంతపురం జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అను బంధ సంఘాల అధ్యక్షులుగా నియమి తులైన వారు జిల్లా అధ్యక్షులు అనం త వెంకట రామిరెడ్డిని ఆదివారం వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా అనంత వెంకటరామిరెడ్డి మా ట్లాడుతూ.. అందరిని సమన్వ యం చేసుకుని పార్టీ బలోపేతం కోసం కృషి చేయాలని, సూచించారు .యువజన విభాగం జిల్లా అధ్యక్షులు సాకే చంద్రశేఖర్, మహి ళా విభాగం జిల్లా అధ్యక్షురాలు శ్రీదేవి, మైనార్టీ విభాగం జిల్లా అధ్యక్షులు సైఫుల్లా బేగ్, ఆర్టీఐ విభాగం జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, గ్రీవెన్స్ విభాగం జిల్లా అధ్యక్షులు బాకే హాబీబుల్లా, బూత్ కమిటీ విభాగం జిల్లా అధ్యక్షులు అమ ర్‌నాథ్ రెడ్డి, ఇంటెలెక్చువల్ విభాగం జిల్లా అధ్యక్షులు రమేష్ బాబు, విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షులు చంద్రశేఖర్ యాదవ్, సోష ల్ మీడియా జిల్లా అధ్యక్షులు నరేంద్రనాథ్ రెడ్డిలు ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు అనంత వెంకట రామిరెడ్డికి పుష్పగుచ్చాలు అందించి శాలువాతో సత్కరించారు.

## మహాసభల జయప్రదం చేయాలని సీపీఎం స్కూటర్ ర్యాలీ


స్కూటర్ ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

అనంతపురం, డిసెంబర్ 22, (ప్రభాత వార్త బ్యూరో)
ఈనెల 23 24 అనంతపురం నగరంలో జరుగుతున్న సిపిఎం 14వ జిల్లా మహాసభలను జయడప్రదం కోరుతూ ఆదివారము సిపిఎం పార్టీ నగర కమిటీ ఆధ్వర్యంలో స్థానిక రైల్వే స్టేషన్ నుండి స్కూటర్ ర్యాలీ ప్రారంభించి, శ్రీకంఠం సర్కిల్, సప్తగిరి సర్కిల్, పాతూరు మీదుగా, ఆర్టీసీ బస్టాండ్ నుండి నీలిమ సర్కిల్ వరకు కొనసాగింది. ఈ సందర్భంగా పార్టీ నగర కార్యదర్శి వి.రామిరెడ్డి మాట్లాడుతూ సిపిఎం నియమావళి ప్రకారం మూడు సంవత్స రాలుకి ఒక సారి జరిగే సిపిఎం జిల్లా మహాసభలు అనంతపురం నగరంలో జరుగుతున్నాయని, రేపటి రోజున స్థానిక ఆర్ట్స్ కాలేజ్ నుండి ర్యాలీ ప్రారం భమై, లలితకాల పరిషత్ నందు బహిరంగ సభ ఉంటుందని, అనంతరం గుత్తి రోడ్డు నందు గల ఎన్ఎస్ గ్రాండ్ ఫంక్షన్ హాల్ లో ప్రతిని ధుల సభ జరుగుతుందని, ఈ మహా సభలో గత మూడు సంవత్సరాలుగా సిపిఎం చేసిన ప్రజా ఉద్యమాలను సమీక్షించుకొని, భవిష్యత్తులో చేయాల్సిన పోరా టాలన దిశ నిర్దేశం చేసుకుంటామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నాగేంద్ర కుమార్, జిల్లా కమిటీ సభ్యు లు, ఆర్.వి. నాయుడు, వెంకటనారాయణ, నగర కార్యదర్శి వర్గసభ్యులు, గోపాల్, ముత్తుజా, ప్రకాష్, మసూద్,నగర కమిటీ సభ్యులు, ఓబిలేసు, ఏటీ ఎం నాగరాజు,బుల్లె రాజు, బాబా, లతీఫ్, గఫూర్, వెంకటనారాయణ, నగర నాయకులు నూరుల్లా, ఇస్మాయిల్,దాదు, ఫక్రు, వెంకట, తదితరులు పాల్గొన్నారు..

## రోడ్డు ప్రమాదంలో గాయపడిన గన్ మెన్ రవికుమార్..

### - నివాసనికి వెళ్లి పరామర్శించిన పరిటాల సునీత


గన్ మెన్ రవికుమార్‌ను పరామర్శిస్తున్న పరిటాల సునీత

అనంతపురం, డిసెంబర్ 22, (ప్రభాతవార్త బ్యూరో)
రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ గన్మెన్ రవి ఆది వారం ఉదయం అనంతపు రంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో స్వల్ప గాయాలకు గురై ఆసు పత్రిలో చికిత్స పొందారు. అనంతరం వారి నివాసంలో విశ్రాంతి తీసుకుంటుండగా ఎంఎల్ఏ పరిటాల సునీతమ్మ ప్రత్యేకంగా గన్మెన్ వారి నివాసా నికి వెళ్లి పరామర్శించడం జరిగింది..

## యువజన విభాగాన్ని బలోపేతం చేయండి సాకే చంద్రకు వైసీపీ జిల్లా అధ్యక్షుడు అనంత సూచన


.వైసీపీ జిల్లా అధ్యక్షులు అనంత ను సన్మానిస్తున్న సాకే చంద్ర.

అనంతపురం సిటీ, డిసెంబర్ 22 ప్రభాతవార్త
అనంతపురము,వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అనుబంధంగా యువజన విభాగాన్ని బలోపేతం చేయాలని వైసిపి అనంతపురం జిల్లా అధ్యక్షులు అనంత వెంకటంామిరెడ్డి సూచించారు. వైసిపి యువజన విభాగం అనంతపురం జిల్లా అధ్యక్షుడిగా నియమితులు కావడం తో ఆదివారం సాయంత్రం పెద్ద ఎత్తున యువతతో అనంత వెంకటరామి రెడ్డిని ఆయన స్వగృహంలో సాకే చంద్రశేఖర్ కలిశారు. పుష్పగుచ్ఛం అందజేసి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా అనంత వెంకట రామిరెడ్డి మాట్లాడుతూ రానున్న రోజుల్లో ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టడంలో యువత కీలక పాత్ర పోషించాలని సూచించారు. ఈనెల 27వ తేదీన విద్యుత్ చార్జీల పెంపునకు నిరసనగా చేపట్టనున్న నిరసన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని యువకులకు సూచించారు.

## ఘనంగా గణితం, రైతు దినోత్సవం


నాటకంలో సన్నివేశం

యాడికి, డిసెంబర్ 22 ప్రభాతవార్త
మండలంలోని కమలపాడు గ్రామంలోని విజన్ విద్యా సం స్థల విద్యార్థులు, ఉపాధ్యా యుల ఆధ్వర్యంలో ఆదివారం గణితశాస్త్ర పితామ హుడు శ్రీనివాసరామా నుజన్ జయం తిని పురస్కరిం చుకుని ఆయన చిత్రపటానికి కమలపాడు గ్రామ ప్రజల చేత పూలమాల వేసి నివాళులు అర్పించారు. రామానుజన్ అతి చిన్న వయసులోనే గణితం పట్ల అసాధారణ ప్రతిభ కనబరిచి, భారతదేశ కీర్తిని ప్రపంచ దేశాలకు ఇనుమడింపచేశారని ఆయన రాసిన పుస్తకాలలోని సమస్యలకు సమాధానం కనుక్కోవడానికి ఇప్పటి శాస్త్రజ్ఞులకు కూడా కష్టతరమని దీనిని బట్టి ఆయన మేధో సంపత్తి ఎలాంటిదో అర్థం చేసుకోవచ్చని వివరించారు. డిసెంబర్ 23న జాతీయ రైతు దినోత్సవం సందర్భంగా రైతులు పడే కష్టాన్ని నాటిక రూపంలో వివరించారు. ఈ కార్యక్రమంలో విజన్ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## కబడ్డీలో హ్యాట్రిక్ విజేతగా నిలిచిన ప్రభుత్వ పాలిటెక్నిక్ విద్యార్థులు



కబడ్డీలో విజేతగా నిలిచిన కళాశాల విద్యార్థులు

తాడిపత్రిటౌన్, డిసెంబర్ 22 ప్రభాతవార్త
ఈ నెల 18,19,20 తేదీ ల్లో జరిగిన ఇంటర్ పాలి టెక్నిక్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్-2024 పోటీల్లో తాడిపత్రి ప్రభుత్వ పాలిటెక్ని క్ కళాశాల విద్యార్థులు వరుసగా మూడవసారి కబడ్డీ ఛాంపియన్‌షిప్‌గా నిలిచి హ్యాట్రిక్ సాధించారు. అలాగే షాట్‌ఫుట్ విభాగంలో వరుసగా మూడవ సారి బంగారు పతకాలు, డిస్క్‌త్రో విభాగంలో బంగారు పతకం, 1500 మీటర్ల పరుగుపందెంలో వెండి పతకాన్ని, 800 మీటర్ల పరుగుపందెం, జావెలిన్‌త్రో విభాగంలో కాంస్య పతకాలను సాధించారు. పోటీల్లో పాల్గొన్న విద్యార్థులను కళాశాల ప్రిన్సిపాల్ ఎం.హరిబాబు అభినందించారు. విద్యార్థులను క్రీడల్లో ప్రోత్సహిస్తున్న కళాశాల ఫిజికల్ డైరెక్టర్ డి.ఓబులేసును ప్రిన్సిపాల్ ప్రశంసించారు.